శ్రీమత్పరదేవతాయైనమః

హస్తినాపురము

దోణంరాజు సీతారామారావుచే

రచియింపఁబడి ప్రకటింపఁబడినది.

FIRST EDITION

Printed at:

"KAMALA PRINTING WORKS"

COCANADA:

1911

Price 0-12-0

PREFACE

Maha Bharata Topics have always had a great attraction for us the Hindus; for, they invariably strike the keynote of popular Hinduism. Nannaya Bhattu, Thikkana & Yerrapragada did great service to the cause of our Telugu Literature by putting for the first time the Maha Bharata of Vyasa in immortal and exquisite verse and thus bringing the great epic within the easy reach of the common people. And after them, although several writers have amply drawn on their material in the composition of their own Prabandhams, still the credit rests with the Tirupati Venkateswara Kavulu that they alone attempted and succeeded remarkably well in arranging the topics so as to suit the needs of the Telugu stage by representing the whole epic in five plays.

It is not without its fitness, it is hoped that a student of these well-known poets should venture to compress the whole story into a single play suited for the modern stage and present it to the public as his humble Souvenir of Their Imperial Magisties' great Coronation Durbar at Delhi on 12th instant. The play is divided into 6 acts the first act enacts the birth of Pandavas, the 2nd finishes up the story to the end of Agnatha Vasam, the 3rd act describes the memorable embassy of Sree Krishna to the Court of the Kauravas & the loyalty of Karna towards his king Duryodhana; the 5th act takes us to the great war of the Kauravas, & Pandavas, and the 6th narrates the accession to the throne of Hastinapur by Dharma Raj.

It is hoped that the general public will view this small attempt on the part of the writer with favor and encouragement.

Rajahmundry,
10—12—1911

D. Sitha Rama Rao.
Author.

అవతారిక

శ్రీమదైదవజార్జి చక్రవర్తిగారి "ఢిల్లీ కొరొనేషన్" మహోత్సవసారవార్థమై యేదేని గ్రంథమును రచించి ప్రచురపరుపదలంచియుండగాఁ గొందరుమిత్రులు నన్ను భారతంబంతయు నొక్కనాటకంబుగ వ్రాసినచో బాగుండునని ప్రోత్సాహపరుప నేనియ్యదిరచించితిని. భారతగాథ హస్తినాపురసంబంధమయినదియే యగుటంజేసి దీనికి "హస్తినాపురము" అను నామంబిడితిని. ఏయెడనైన దోషంబులుండునేని రసజ్ఞులు మన్నింతురుగాక. ఈనాటకమందు పైపేజీని ముద్రించిన చిత్రపటంబునొసంగిన శ్రీ సత్యవోలు గున్నేశ్వరరాయసోదరులకు కృతజ్ఞతాపూర్వకముగా వందనములర్పించుచున్నాఁడ.

ఉ॥ "అంచితుఁడైన వారలిది యారసియీరసమున్ గ్రహించిలా।
లించినఁ జాలు గొందరవి లేవిది లేవని గేలిసేయువా।
రంచు రచించమానుదుమె యందరినిన్ దనియింపనమ్ము ని।
ర్మించిన బ్రహ్మకైనఁ బరమే యిది పెద్దలెరుంగకుందురే॥"

రాజమండ్రి }
10–12–11 }

డా॥ సీతారామారావు

శ్రీమత్పరదేవతాయైనమః ॥

హస్తినాపురము.

నాంది.

మ॥ యదువంశాంబుధిపూర్ణచంద్రుఁడయియు న్యద్భూరిధైర్యంబుమీ
ఱ దయాభావముతోడ పార్థునకుసా ♦ రథ్యంబు గావించి దు
ర్మదులన్ గెల్వఁగఁ జేసిహస్తిపురసా ♦ మ్రాజ్యంబునందున్ మహా
సదయున్ ధర్మజు నిల్పినట్టిహరియ ♦ శ్రాంతంబుమిమ్మోముతన్ ॥

తే॥ గీ॥ విమల దేశాభిమానులై ♦ వెలయుచుండి ।
రాజభక్తినిఁ బూని వి ♦ రాజలీల।
ఘనయశస్సును ధరలోనఁ ♦ గాంచుమన్న ।
సచ్చరిత్రులౌమీకునం ♦ జలిఘటింతు ॥

(నాంద్యంతమున) సూత్రధారుఁడు—ఆహా! నేఁడెంతసుదినము. ధరాపురంధరులును, కవులు, పండితులుగలిగి శోభాయమానమై యొప్పుచున్న యీసభాసందర్శనంబునఁ జేసినా జన్మమెంతయు సార్థకత్వము వహించినది. కాని యీసభ్యులనట్టు లానందపఱతునా యనిమాత్రము సందియంబుఁ గలుఁగుచున్నది. ఇంతుం గూర్చి నాప్రియురాలితో నాలోచించెదఁ గాక. (తెరవంకఁ జూచి) నటీ! నీయలంకారము పూర్తియైనచో నొక్కసారి యిటురమ్ము.

నటి—(ప్రవేశించి) ఆర్యా? ఇంత త్వరఁగా నన్నుఁ బిలచుటకుఁ గతం బెఱుంగఁ జేయవేఁడుచున్నాను.

సూత్ర—తరుణీమణీ! ఈ సభ్యులందరును నన్నుఁ బిలచి సప్తద్వీపసముద్రముద్రిత మహీచక్రంబు నేలు శ్రీమద్దైవజార్జి చక్రవర్తి మేరీరమణీ సమేతుఁడై హిందూరాజ్యపట్టాభిషిక్తుండగుటకు ఢిల్లీపురంబునకేతెంచు గాన తద్గారవార్థమై యాపురిగాధను దెలుపు నాటకంబేదైనఁ బ్రదర్శించి మమ్ములనానందపరుపుమని యాజ్ఞాపించిరి. అట్టినాటకంబేదియుండెనాయని యాలోచింపుచుంటి.

నటి—ఆర్యా! ఇందులకై మీరాలోచింపవలెనా; భారతకథ యాపురమునకు సంబంధించినదే కదా!

సూత్ర—ప్రేయసీ! ఇక్కథను చక్కఁగ జ్ఞప్తికిఁ దెచ్చితివి. ఈభారతగాధనంతయునొక్కనాటకంబుగ "హస్తినాపురము" యను పేరట చక్రవర్తిగారి హిందూసామ్రాజ్యాభిషేకోత్సవ గౌరవార్థమై యొక్కకవి రచించెను. అద్దానిం బ్రదర్శించి సభ్యుల హృదయంబులు వికసింపఁ జేయుదము.

నటి—నాథా! అక్కవివర్యుఁ డెవ్వరు?

సూత్ర—రమణీమణీ! కవి యెవ్వరైననేమి. నాటకరచనయొక్క గుణాగుణంబులను జూతురు గాని కవినామముతో నేమి యవసరముండును. అయినను నీవడిగితివి కాన దెల్పెదను.

సీ. ఆవాసమెన్న గో ♦ దావరీ తీర సద్భవ్యరాజనరేంద్ర ♦ పట్టణంబు
జనకునామంబెంచ ♦ సకలభాషావిశారదుఁడగుయజ్ఞనా ♦ రాయణుండు
సద్గురు లెన్నంగ ♦ శతవధాను లయిన తిరుపతివేంకటే ♦ శ్వరసుకవులు
సంరక్షకులు చూడ ♦ పత్యవ్రాల్వంశ గున్నేశసోదరుల ♦ హీనగుణులు

గీ. కవిత యొన్నంగఁగడువునఁ ♦ గన్నకన్య
గాఁ జెలంగు సీతారామ ♦ కవివరుండు
ఢిల్లి కారొనేషనునకై ♦ కీవితనర
వ్రాసె దీనిమెచ్చఁగబుధ ♦ వర్యులెల్ల,

నటి.—మనోహరా! ఈబాలకవి రచించిన నాటకంబునాడియా మనము వీరిని సంతసపెట్టుట.

సూత్ర.—అతివా? ఇందుకు నీవెంతయు సందియంబందనము.

తే. గీ. భారతకథయె యిదికను ♦ పావనంబు
సత్యవిశ్వాసు మాటల ♦ సరణి తేనె
యూటయై ఘనరత్నాల ♦ మూటలగుచు
భారతీ దేవి వీణియ ♦ పాటలై జ
గాన జెలువొందుచెరుగవ్వా ♦ కంబుకంఠి.

ఇంక మన మీగి నాటకప్రదర్శనంబునకు తొందరపడుదము. రమ్ము.

(నిష్క్రమించుచున్నారు)

ఇది ప్రస్తావన.

—[♦]—

శ్రీమత్పరదేవతాయై నమః

హస్తినాపురము.

(ప్రథమాంకము.)

రంగము:- గంగాతీరము

సూర్యుఁడు—(ప్రవేశించి) ఎవ్వరీతరుణీశిరోమణి, నన్నుఁ దనమంత్రబలంబున రప్పించినది. (ధ్యానమునటించి)సరే. తెలిసినది. యాదవవంశశేఖరుఁడగు శూరుని జ్యేష్ఠపుత్రిక. కుంతిభోజుని దత్తపుత్రి. కుంతి. (పరికించి) అదిగో! ఆకాంత చెలికత్తెతో నిటు వచ్చుచున్నది.

(చెలికత్తెతోఁ గుంతి ప్రవేశించుచున్నది.)

కుంతి—సఖి ప్రభాకరారాధనమైనది. ఇఁక మనమింటికిఁ బోవుదము రమ్ము.

సూర్యుఁడు—ఓహో! ఈమె యింటికి నేగఁ బ్రయత్నించుచున్నది. కావున నిప్పుడీమె ముందుకేగి నిల్చి పలుకరించెదను. (కుంతియెదుటకుంజని) గరితా! మంత్రబలంబున నన్నుఁ బిలచి యిట్టులేగ న్యాయమా! నీవు కోరిన వరంబీయఁదలంచివచ్చితిని.

చెలి—(ఆశ్చర్యము నభినయించుచుఁ దూరముగాఁ దొలఁగుచున్నది)

కుంతి—(స్వగతము) అక్కటా నామంత్రోచ్చారణ మిట్లుగాఁ బరిణమించినది. మంత్రబలంబు నెఱుంగుట కిట్లు స్మరించినంతనే యీతఁ డీమయుండగు సూర్యుండే తెంచి కుమారునొసంగెదనని పల్కుచున్నాఁడు. ఈమహానుభావునకు నేనేమి ప్రత్యుత్తరమిచ్చెద. అయినను నీతనితో నిట్లు విన్నవించెద. (ప్రకాశముగా) మహానుభావా ! త్రిలోకపూజితపాదపంకేరుహ ! మున్నొకనాఁడు దుర్వాసుండు నాకడకరుదెంచి నాసద్గుణంబులకు మెచ్చి యిమ్మంత్రం బుపదేశించి చనియె.

తే॥ గీ॥ మౌని చంద్రుఁడొసంగిన ♦ మంత్రమహిమ
నెఱుఁగఁగోరిచిత్తమునని ♦ న్నిట్లుగొల్చి
యుంటిగానితలపుమరి ♦ యొండులేదు।
కరుణవీక్షించిరక్షింపు ♦ కమలమిత్ర ॥

స్త్రీస్వభావంబున మంచిచెడ్డలు దెలియక గోరితి. వేరు దురభిప్రాయము కలదాననుగాను. నాయందుఁ గృపాంతరంగుఁడవై నన్ను క్షమించి గృహంబున కేగనిమ్ము.

సూర్య—రమణీమణీ ! మౌనియిచ్చిన మంత్రబలంబున రావించితివని తెలియును. నీచేఁ బిలుపంది యూరకఁ బోవుట పాడియా. అట్లుబోవుటకు నామనంబు సమ్మతింపదు.

కుంతి— తే॥ గీ॥ నీచనరజాతికాంతను ♦ నీరజాప్త।
యకటనీవేడ నేనేడ ♦ న్యాయమగునె।
భవ్యవరమీయఁదగునెవి ♦ ద్వన్ను తుండ।
వీవునాతప్పసైరించి ♦ బ్రోవుమయ్య॥

ఇదియుంగాక నేను కన్యకనని తెలిసియు నన్నిట్టి యధర్మకార్యాచరణయందు బ్రవేశపెట్టుట నినువంటిధీరపురుషులకుం దగదని చెప్పుచుంటిగాన క్షమింపుము.

మ॥ తలిదండ్రుల్ వినఁజాలిరేని కడుచి • త్తంబందుశోకింతుర।
న్నలుదమ్ముల్ మదిసిగ్గుజెందుదురు నా • నాభంగులన్ దోడినె
చ్చెలులెల్లన్ హసియింపుచుండెదరు వా • సిఁ బెండ్లికాఁబోదు క
న్నెలకుంజెల్లునె యిట్టికార్యములు ని • ర్నిద్రప్రభాభాసురా॥

సూర్య—కన్యామణీ ! ఇందుకా నీవు సందియంబడుచుంటివి. చూడుము. ఉపరిచరవసుమహారాజు వీర్యంబునఁజేసి మత్స్యగర్భంబునఁ బుట్టిదాశరాజు కూతురైన మత్స్యగంధి పరోపకారార్థమై తండ్రియానతి శిరంబునఁదాల్చి యమునానదిపై నోడ నడుపుచుండ, తీర్థయాత్రాపరతంత్రుఁడై పరాశరమునీంద్రుఁ డచ్చటికే తెంచి యామెంగామించి కన్యాత్వమునకు భంగమురాకుండ వరంబిచ్చి యామెంగూడ సద్యోగర్భంబున నారాయణాంశంబున వేదంబులనుద్ధరింప వ్యాసుండుద్భవించె. శంతనుండు గంగను భార్యగా స్వీకరించి యామెయందు భీష్ముంగాంచె. గంగ శంతనుని వీడి యేగిన పిదప యతండొకనాఁడు యమునాతీరంబునకేగి మత్స్యగంధి సౌందర్యాతిశయంబుల కచ్చెరువంది, దాశరాజు కడకేగి యామెను తనకిచ్చి పరిణయంబునఁజేయుమని కోర, నందులకతండు యోజనగంధి కుద్భవించిన పుత్రుని రాజుజేసినయెడల నిత్తునని వచించె. అప్పుడు శంతనుండు తన పుత్రుండగు భీష్మునిఁదలంచి యేమియుంజెప్పలేక పురంబునకు మరలివచ్చి య

కాంతపై మరులుగొని నిద్రాహారంబులు లేక చింతించుచుండ, భీష్ముం డాసంగతిని గనుంగొని తండ్రికి కాంతను బరిణయంబు జేయఁదలఁచి దాశునికడ కేగి,

మ॥ ఇదెరాజ్యంబుఁబరిత్యజించితినినీ ♦ విస్మాభవత్పుత్రినీ।
మదిరాక్షీమణికుద్భవించుసుతుఁడే ♦ పాలించురాజ్యంబునున్।
మదిసందేహమువీడుమా యిఁకసుభూ ♦ పాలుండునాతండ్రికిన్।
ముదమందన్గడుభక్తిజూపనలదే ♦ నుమామ్రటికిన్ధారుణిన్॥

అనివచియించి యాతనిని తండ్రికడకుఁ దోడితెచ్చి తనప్రతిజ్ఞను నివేదించెను. అప్పుడు దాశరాజు మరల భీష్ముంజూచి “ నీవురాజ్యంబక్కరలేదని చెప్పితివి. ముందు నీ పుత్రులో నీ మనుమలో యిందుకు బ్రయత్నం బొనర్తురు. అందులకేమిచెప్పెదవు ” అని యడిగిన, భీష్ముం డాతనింగాంచి,

చం॥ పరిణయమాడినంగదకు ♦ మారులుబుట్టుటగల్గుచుండునే।
బరిణయమాడువాంఛమది ♦ మానితినింకిట్బ్రహ్మచారినై।
వరలెదతండ్రిపట్లగడు ♦ భక్తినిజూపెదతప్పకుండ, నీ।
వరసుతనాకుఁదల్లిగను ♦ భవ్యగుణాకర జేయుమీ వెసన్॥

అని బిట్టుప్రతిజ్ఞయొనర్చి మత్స్యగంధిందెచ్చి శంతనునకు వివాహంబు జేసెను. శంతనుండామెయందు: జిత్రరథవిచిత్రవీర్యులను నిర్వురపుత్రులంబడసి దివంబలంకరించె. భీష్ముండు వారలంబెంచి యుక్తవయస్సు వచ్చినయంతనే చిత్రరథుని రాజ్యాభిషిక్తుని జేసెనుగాని, కొలది కాలంబునకే యతండు సంగ్రామరంగంబున జిత్రరథుఁడను గంధర్వవీరునిచే మడిసె. పదపడి విచిత్రవీర్యుని రాజుగా గావించి, కాశీరాజుపుత్రికలగు నంబికాంబాలికలను వివాహము జేసెను. తనయులఁగాంచక పూర్వమే యావిచిత్రవీర్యుఁడు జీవంబులంబాసె. మత్స్యగంధికి మొ

(అని నదియొడ్డుకేఁగి మందసంబును బట్టుకొని).

(కుమారునిఁజూచి)

తే॥ గీ॥ బాలసూర్యునివాసియించు ♦ వాఁడవీవు
పసితనంబుననిన్నట్లు ♦ బాయుదాన
నిపుడుసూర్యాంశునాకుని ♦ న్నీయనేల
సకట ! ముద్దులపుత్రకా ♦ యంగవలసె ॥

తే॥ గీ॥ నిన్నువిద్యాసుబుద్ధులు ♦ నేర్పఁజేసి
పరిణయముజేసిసౌఖ్యంబు ♦ బడుచునుండ
జూచుమేటిభాగ్యంబును ♦ నోచలేదు
గంగకర్పించుచుంటిని ♦ కన్నకొడుక ॥

తే॥ గీ॥ ఏస్థలంబుననైనని ♦ న్నెవరుపెంచి
పెద్దవానిగగావించి ♦ విద్యఁగఱపి
సంతసింపుచున్ననునోక ♦ సారినిన్ను
గాంచఁజేయునుగాతసవ ♦ గమలహితుఁడు ॥

తండ్రీ ! నిన్ను నీతండ్రియే రక్షించుఁగాక. (చెలితో)సఖి ! చూడుము. ఆతీరంబున నెవరో యొక్కసూతుండు స్నానంబాచరింపుచున్నాఁడు. ఆతఁడు దీనినిఁ దప్పకఁ బట్టికొని కుమారుని రక్షించును. (అనివిడిచి) చెలీ ! మనము గృహంబున కేగుదము. రమ్ము.

(ఇరువురు నిష్క్రమించుచున్నారు)

—✻—

రంగము:—అరణ్యము;—పాండురాజు ప్రవేశించుచున్నాఁడు.

పాండు—అక్కటా ! వేటాడుటకీ యరణ్యంబునకేలవచ్చితి. వచ్చితిఁబో మనస్త్రీక్రీడయందు మునింగియున్న యామృగమిథునంబును నాబాణమున లుచేసితినేల. చేసితిఁబో అవిన్నా

ఘోర శాపంబునీయనేల. ఇదియంతయు బ్రహ్మలిఖించిన వ్రాత. ఇట్టి ఘోరశాపతప్తుండనైన నేను నాప్రియురాండ్ర మొగంబెట్లు చూడఁగలను. (ప్రక్కంజూచి) అదిగో వారిదెసకే సన్నరయుచు వచ్చుచున్నారు. హా! దైవమా! నన్నెట్టిహీనస్థితికిఁ దెచ్చితివి.

(కుంతీ మాద్రులు ప్రవేశించుచున్నారు)

మాద్రి—సోదరీ! ఎన్నఁడును మనలఁబాసి యెఱుఁగని మహారాజుగారు నేడేలనో కాని యరణ్యంబున నింతవరకును దడవు జేసినారు. కారణంబేమియో కదా.

కుంతి—అదిగో మహారాజుగారు (పరికించిచూచి) ఏమిది! ఈయన ముఖంబు విచారగ్రస్థమై యున్నట్లు గన్పడుచున్నది. దగ్గరకు బోవుదము రమ్ము. (పాండురాజును సమీపించుచున్నారు)

పాండు—(భార్యలంజూచి)

తే. గీ॥ తరుణులార మిమ్ములనుసం ♦ తాపవార్ధి
యందుముంపంగఁ బెండిలి ♦ యాడినాడ
గాని, సౌఖ్యముల్ గూర్పంగఁ ♦ గాదుసుందు
కటకటా! యేమిచెప్పుదు ♦ కర్మగతిని ॥

కుంతి—మహారాజా! మీకింత సంతాపంబునకుఁ గారణమేమి? అది వినుటకు మాడెందంబులు తొందరపడుచున్నవి

మాద్రి—నాథా! ఆకారణంబును మాకుసత్వరంబునఁ దెల్పుమా వలన నెట్టిలోపంబులైన నుండనేని మన్నింపుఁడు.

పాండు ఉ॥ వేఁటలనాడుచిత్తమున ♦ వెంటను బెట్టుక వచ్చిమిమ్ము; ఘోరాటవియందుఁ జొచ్చియక ♦ టా! ఘనశాపము జెందియుంటినో

డట జనించిన వ్యాసుండు మానివృత్తిఁ బూనియుండె. భీష్ముండు బ్రహ్మచారియై వరలుచుండె. చిత్రరథవిచిత్రవీర్యులు మడిసిరి. భరతకులంబు వృద్ధియగుటకు మార్గంబేమియు లేదని చింతించి భీష్ముని వివాహంబాడి రాజ్యభారము బూనుమని చెప్ప నందులకతండు జననిఁ విలోకించి "

చం॥ భరతకులంబునన్ బొడము ♦ పావనపుత్రులు, నాకుఁ దాతలై
బఱగుచునీసుతుండనయి ♦ నైరులు భీతిలఁబొవనిక్రమ ।
స్ఫురణతసంచరింపుచుని ♦ శుద్ధచరిత్రుఁడనై చరించునేఁ ।
దిరుగఁగ నేర్తునే యనిన ♦ దివ్యప్రతిజ్ఞను మెత్తురే జనుల్ ॥
తే॥ గీ॥ ఉవిదభాగీరథీనది ♦ కుద్భవించి ।
పరమపావనమూర్తినై ♦ వరలు నేను ।
చేడెమోహపాశంబులఁ ♦ జిక్కుకొన్న ।
బ్రతిన నెఱవేర్చుటొప్పదే ♦ భవ్యయశము॥

అని వచించి యందులకు సమ్మతింపఁ డయ్యె. అప్పుడామె తన ప్రథమపుత్రుని సంస్మరించిన నతండరుదెంచి విచ్చేటకు గతంబు దెల్పుమనిన యామె యీసంగతినంతయుం దెలిపి, విచిత్రవీర్యుని భార్యలందుఁ బుత్రోద్భవము గావింపుమని చెప్ప, నతండందులకు సమ్మతించె, అంతట మునీంద్రుఁడంబికంగూడ నతనియందుం దనసహ్యారూపముఁ గనులుమూయ నంధుండగు ధృతరాష్ట్రుఁ డుద్భవించె. అంబాలికయు నతనిం జూచి వెలవెలఁబోవ పాండురోగి యగు పాండురాజుద్భవించె. ఇట్లు జనించిన పుత్రులను జూచి సత్యవతి విచారించి యంబిక యందింకొక కుమారునిఁ గాంచుమని చెప్పెను. అప్పుడంబిక తనదాసిని యలంకరించి మునియొద్దకుం బంప దానియందు విదురుండుద్భవించెను అందు పాండురాజునీకు కొలదికాలంబులో భర్తయగును. తరుణీ! ఇంక నీవిత్తంబున

సందియంబును బాపుకొనుము. నీకన్యాత్వంబునకు భంగమురాకుండ వరంబిచ్చెద. నాయనుగ్రహమ్మున సహజకవచకుండలుండగు పుత్రుఁడొక్కఁడు నీకిప్పుడు సద్యోగర్భంబునఁ బుట్టును. ఇకఁ నేఁబోయెద.

(సూర్యుఁడు నిష్క్రమించుచున్నాఁడు)

(కుంతినిష్క్రమించును)

చెలి—ఆహా! ఏమి నాభాగ్యము. ఈమెకతంబున సూర్యభగవానునిఁ గాంచఁగంటి. (ప్రక్కందిరిగిచూచి) అదిగో సఖీమణి కుమారునెత్తుకొని యిట్లువచ్చుచున్నది.

కుంతి—(కుమారునెత్తుకొని ప్రవేశించుచున్నది) అయ్యో! ఆదుర్వాసుండు నాకుమంత్రంబుపదేశింప నేల ఉపదేశించెఁబో. నేను చపలచిత్తనై సూర్యునిఁ బిలువనేల. పిలచినంతనేయతఁడురానేల. అక్కటా! నాకీతనయునీయనేల. పుత్రకా! నిన్నిప్పుడేమి సేయుదును. గృహంబునకుఁ దీసికొనిపోతి నేని నగుబాట్లేకదా.

చెలి—తరుణీ! ఆనందసమయంబునఁ జింతిలఁ జెదవేల.

కుంతి—సఖీ! ఈయుదంతంబు నీకును నాకును తప్ప మరెవ్వరికినిఁ దెలియఁగూడదుసుమీ.

చెలి—చెలీ! ఎంతబేలవు. అట్లెప్పుడును సంశయింపకుము.

కుంతి—అయ్యో! ఇప్పుడీ కొమారునేమిచేయుదము.

చెలి—(గంగకై చూచి) అదిగో చూడుము నదిపై బంగారు మందసంబొక్కటి యిటువచ్చుచున్నది.

కుంతి—అమ్మయ్య! ఇప్పటికి గొంతధైర్యము కలిగినది. ఇదిసూర్యుని దయచేతనే యిటువచ్చుచున్నది. కావున మనము దీనినిఁ బట్టుకొని యిందుకుమారునుంచి వదలుదము. పైన భగవంతుఁడే రక్షించును.

సేవ—(ప్రవేశించి) మహారాజా! ఎవ్వరో ఋషిపుంగవుఁడేవురుకుమారులతోడను నొక యంగన తోడను భవద్దర్శనార్థమై వచ్చి యున్నాఁడు.

ధృత—శీఘ్రముంబుగా లోనికిఁబ్రవేశ పెట్టుము.

(కుంతీ పాండవులతోఁ ఋషిప్రవేశించుచున్నాఁడు.)

ధృత—(ఋషి నవలోకించి) మునీశ్వరా! నమస్కారములు. ఆయాసనం బలంకరింపుఁడు.

(అందరును నాసనంబు లధిష్ఠించుచున్నారు)

ధృత—మునీశ్వరా! భవదాగమంబున నేను ధన్యుఁడనైతి. దయయుంచిమీరాకకుఁగారణము తెలుపఁగోరెద.

ఋషి—మహీకళత్రా! నీకు విచారముగూర్చుట కే తెంచితినిగాని సంతసము గూర్చుటకుఁగాదు.

మ॥ అతిధర్మప్రతుఁడై నపాండుఁడునము ♦ ద్యద్ఘోరమానిష్టబూ
నితపంబెంతయుచేసిమాననములో ♦ నీరేజపత్రాక్షియా
సతినిన్ మాద్రినిగూడిశాపహతుఁడై ♦ స్వర్గంబునం జేరె; నీ
సుతులన్ భూమినిడించియక్కటకటా ♦ శోకింపమీ రెల్లరున్ ॥

ధృత—హా! తమ్ముఁడా!

చం॥ సకలమహీశులన్ గెలిచి♦సంపదలన్ గొని తెచ్చియిచ్చుచున్
బ్రకటితభక్తిఁగొల్చుచును ♦ భవ్యయశంబునుగాంచుచుండి,బా
యకనిరతంబునన్ను నక ♦ టాఁక దునిష్ట దపంబొనర్చుచున్
చకితమృగాక్షినింగలసి ♦ శాపముచేభువిఁబాసిపోతివే ॥

ఋషి—రాజా చింతింపఁబోకుము.

ధృత—అయ్యా! మహానుభావా! అంతటి పుణ్యాత్మున కామరణంబేల సమ్మతించినది.

ఋషి—మహీపాలా ! శాపము సంగతి నీవు విన్నదియేకదా. వద పడి పాండురాజు "అపుత్రస్యగతిర్నాస్తి" అను వాక్యం బు మనంబునఁ దలపోసి కుంతిం జేరి దేవతారాధన మాచరించి, పుత్రులంగాంచుమని చెప్ప యామెయట్లా చరింప, ధర్మునివరంబున ధర్మరాజు, వాయువరంబున భీము, నింద్రునివరంబున నర్జునుఁగాంచెను. మాద్రి కిని నశ్వినుల వరంబున నకులసహదేవు లుద్భవించిరి. ఒక నాఁడు కుంతియాశ్రమంబున లేనిసమయంబునఁ బాండు రాజు మదనవికారచిత్తుఁడై వలదని యెంత చెప్పినను వినక మాద్రింగూడి దివంబలంకరించె. మాద్రియు భర్తమర ణంబున కాఁగలేక యతనిమార్గంబనుసరించె. ఇమ్మహా దేవియగు కుంతి యట్లాచరింపనెంచ మేమందరమునువల దని వారించి కుమారసమేతంబుగా నిచ్చటికిఁ దోడ్కొని వచ్చితిమి. ఇరుగో ధర్మభీమార్జుననకుల సహదేవులు.

ధృత—కుమారులారా ! ఇంతపసితనంబునందే జనకుఁడు లేని వారైతిరి కదా.

ఋషి—రాజా విచారింపకుము. ఇంకనక్కుమారులకు నీవే తండ్రివి. ఇంక నేను పోయివచ్చెదను.

ధృత—చిత్తము. మహాత్మా !

(ఋషి నిష్క్రమించుచున్నాఁడు.)

ధృత—విదురా ! కుమారులం దోడ్కొని లోనికేగుదము. రమ్ము.

(అందరును నిష్క్రమించుచున్నారు.)

(ఇది ప్రథమాంకము.)

పాటలగంధులార పరి • పాలన సేయఁగ నెంచ లేదు, వే
యేటికి లోకనాయకుఁడి • కేమని చెప్పుమనిట్టులై తిహా ॥

మాద్రి—(విచారముతో) ఏమీ ! శాపమా !

కుంతి—మహానుభావా ! నిరంతరధర్మవ్రతాచార పారీణులగు తమకు శాపమేల కలిగెను.

పాండు—తరుణులారా ! ఏమని చెప్పుదును ? నాకర్మగతి యిట్లయ్యెను వేఁటాడుటకే తెంచి యెక్కడను నొక్క మృగంబునైనను గానఁజాలకఁ దిరుగుచుండ నొక్కయెడ మన్మథక్రీడలో నున్న హరిణమిథునంబును దిలకించి వాటిని నా బాణముల పాలు గావించితి. అప్పుడయ్యది నేలం బడుచు నన్నుఁ గాంచి “ రతిక్రీడలో నున్నప్పుడు మమ్ము వధించితివి కావున నీవు నీభార్యను గూడిన వెంటనే దేహంబు వాయుదు ” వని శాపంబిచ్చె.

కుంతి—అన్నన్నా ! ఎంతపని జరిగెను.

మాద్రి—అక్కటా ! ఎంతయవస్థ సంభవించెను.

పాండు—అప్పుడు నేనా హరిణంబుం గని “ సంతతి గల్గ లేదు నాగతి యేమ” ని యడిగితి. కొండొక శాపకారణంబున హరిణరూపము దాల్చిన యమ్మునీ నన్నుం గాంచి సంతానము మాత్రము కలుగునని వచించె.

కుంతి—ఇదియు మనకు మేలే.

పాండు—కల్యాణులారా ! వేయేటికి ఇంక మీరు పరిజనసమేతంబుగా హస్తినాపురమున కరుగుఁడు. నేనీ సమీపంబునందున్న శతశృంగంబను పర్వతంబునఁ దపోవృత్తిం బూని మునుల సంగతిం దగిలియుండెద.

కుంతి—మనోనాథా! మీరిచ్చటఁదపోవృత్తి నుండఁగా మేము పురంబున కరిగి సుఖంబుగ నుండెదమా. అట్లెన్నటికిని దలంపకుఁడు.

మాద్రి—ప్రాణేశ్వరా మీనీతికు మేమేమియు భంగము కలుగఁ జేయము. మీచరణంబులఁగొల్చుచు మీతోడనే యుండెదము గాని పురంబున కరుగము.

పాండు—సతీమణులారా! అట్లయినచో మనపరివారంబును పురంబున కేగుమని చెప్పి, ధృతరాష్ట్రునకీ యుదంతంబు పరిచారకునిచేఁ జెప్పిపంపి, మనము శతశృంగమున కేగుదము. రండు

(అందరు నిష్క్రమించుచున్నారు)

—⁂—

హాస్తినాపురము.

(రంగము-ధృతరాష్ట్రుని మందిరము.)

(ధృతరాష్ట్రుఁడు-విదురుఁడు ప్రవేశించుచున్నారు)

ధృత—విదురా! వేఁటకుఁబోయిన పాండురాజింతవరకును రాలేదేమింకత మోకదా. అయ్యడవియందు భార్యా సహితుఁడై యున్న యతని కేమి హానివాటిల్లెనో కదా. నాడెందంబంతయు వ్యాకులపడుచున్నది.

విదు—మహారాజా! నీచిత్తంబంతయు వనమ్రయంబయగుటచేనట్లు విచారింపుచుంటి రేగాని మరియొండు లేదు. మొన్న వచ్చిన సేవకుఁడు కొలదిదినంబులలోనే పాండురాజిచ్చటకు వచ్చునని చెప్పెనుకదా. నేడో రేపటనో వచ్చును. కావున విచారింపకుఁడు.

ధృత—ఎంతధృఢపఱచుకొందమన్నను చిత్తంబు స్వస్థత పడకున్నది.

శ్రీమత్పరదేవతాయై నమః

హస్తినాపురము.

—:o:—

ద్వితీయాంకము.

విరటునినగరంబునరాజవీధి.

(కామపాలుఁడు—జయంధరుఁడు చేరియొకప్రక్కనుండి ప్రవేశించుచున్నారు.)—

కామ—అయ్యో ! ఇదియేపట్టణంబు.

జయం—ఇదియేనగరమో తెలియనిదే యిందెట్లు జొచ్చితివి.

కామ—నిజముగాఁ దెలియదు. దేశాంతరమున కేగి మానివాసంబున కేగుచు నలసటఁ జెందియుండుటచే నిచ్చట నొక్కదినము విశ్రమింతమను తలంపునవచ్చితి.

జయం—ఇది విరాటరాజునగరము. నీకాపురస్థలం బెయ్యది ?

కామ—మాది హస్తినాపురంబు కాపురము.

జయం—మాదియు హస్తినాపురంబే. నీవు నన్నెఱుంగుదువా ?

కామ—పెద్దవాఁడనగుటచే నిన్నానవాలు పట్టనైతిని. నేను పాండుమహీకళత్రుని సేవకుండను. తీర్థయాత్రాపరతంత్రుఁడనై స్వదేశంబు విడిచి యిప్పటికి యిరువదిసంవత్సరములై

నది. ఇదె హస్తినాపురంబునకుఁ బోవుచుంటి. నాయనా మీఁదియు హస్తినాపురంబే యనుటచే నడుగు చుంటి. తండ్రీ ! పాండవులు వారణాసిపురంబున లాక్షాగృహంబు నందాహుతులైరని వింటిని. అది నిజంబేనా.

జయం—ఛీ ! మూఢా ! ఎంతమాట పలికితివి. నీవు వయస్సున వృద్ధుండవయ్యు నిట్టిమాట పలుకవచ్చునా.

కామ—నాయినా సంతాపంబుచే నడిగితిని గాని మఱియొండుకాదు పెద్దవాఁడను. ఆగ్రహింపకుము. వారు సురక్షితంబుగనే యున్నవారా, అట్లయినచో నాశుభవార్తను దెలిపి నాకు శ్రవణానందము కలుగఁజేయుము.

జయం—(స్వగతము) వీఁడొకవేళ పాండవుల జాడ నెమకుటకై కౌరవులచేఁ బంపబడిన వాఁడుకాడుకదా. అట్లయినచో మోసము వచ్చును. (ప్రకాశముగా) ఓయీ ! ఆసంగతి యంతయునీ కేల. వారు సురక్షితంబుగనే యున్నారు. నీదారిని నీవు పొమ్ము.

కామ—మిత్రమా ! నేను పాండురాజునకు సేవకుండనై యరణ్యంబునఁ వారితోఁ గాలంబు గడుపుచు పాండవుల నెత్తి పెంచితిని, ఆకారణంబున వారిక్షేమంబడుగుచుంటి.. నీపాదసాక్షిగ కపటాంతఃకరణుండనై యడుగుటలేదు. శ్రమఁబూని వచియించి నన్ను సంతసపెట్టుము.

జయం—పాండవులు వారణాసికేగుట దెలియునుకదా.

కామ—తండ్రీ ! నేనేమియునెఱుంగను. అరణ్యమునుండి పిల్లలను కుంతీసమేతంబుగాఁ దోడ్కొనివచ్చిన తరువాత వారలను గౌరవులతోఁ గలిపి ద్రోణాచార్యునివద్ద విద్య నభ్యసించుట

కప్పగించుటయు, వారు శరవిద్యయం దసమానులగుటయు, కర్ణుండు సూతగృహంబు విడిచి దుర్యోధనునకనుంగు సఖుం డగుటయుఁ దెలియును. అటు తరువాత నే నేమియు నెఱుంగను.

జయం.—అట్లయినచో నీకుఁ బ్రారంభమునుండియుఁ జెప్పవలెను. కానిమ్ము. సావధాన చిత్తుండవై వినుము. అట్లు ద్రోణాచార్యుండు కురుపాండవ కుమారులను శస్త్రవిద్యాప్రవీణులుగాఁ గావించి యొక్క దినంబున వారలనందఱ రావించి " కుమారులారా ? వెనుక నేనును ద్రుపదమహీపాలుండును భరద్వాజాశ్రమంబున విద్యనభ్యసించు నప్పుడతఁడు నన్నుం గాంచి " ద్రోణాచార్యా! నేను మహీపాలుండనై యున్నప్పుడు నీవు నాకడకరుదెంచి నాచే సత్కృతులనందవలయు " నని చెప్పెను. పదపడి కొన్నివత్సరంబులకు గుమారునకు గోవునడుగ దలంచి యతని కడకేగి పూర్వము సఖ్యమును గురించి చెప్పితిని. అందులకతండు నవ్వి " పేదవిప్రులేడ నేనేడ నీకును నాకును సఖ్యమె " యని నన్ను పరాభవించి పంపివేసె. ఆపరాభవంబు దీరుటకుఁగాను ద్రుపదుని కట్టి తెచ్చి గురుదక్షిణగా నాముందు పెట్టవలెను " అని చెప్పెను. అంతట కౌరవులు మేము తెచ్చెదమని బయలు వెడలి విఫల మనోరథులై మరలి వచ్చిరి. అప్పుడు పాండవమధ్యముండగు నర్జునుండేగి ద్రుపదుని కయ్యంబున నోర్చి పట్టి తెచ్చి యాచార్యుని ముందుబెట్టెను. అర్జునుని శక్తికి ద్రోణుండు సంతసించి ద్రుపదుని పరిభవించి కరుణించి విడిచి పుచ్చెను.

కామ.—అర్జునుని శక్తి యెంతయు శ్లాఘ్యమైనది, తరువాత,

జయం—తరువాత పాండవుల పరాక్రమంబునకసూయపడి కర్ణదుశ్శా
సనులతో మంత్రనమాడి వారల నెట్లైనను పురంబు వెడలఁజే
యనెంచి దుర్యోధనుండు తండ్రికడకేగి యేవియో మాయ
లుపన్ని వారణాసికేగునట్లు జేసెను. పాండవుల్కు కుంతీసహితం
బుగ వారణాసికేగునంతలో, సుయోధనుండాపురంబున పురో
చనునిచే నొకలాక్షాభవనంబు నిర్మింపంజేసి, యందు పాండ
వులఁ బ్రవేశింపఁజేసె. ఈతంత్రమంతయు విదురుండెఱింగి
పాండవులకడకు నన్ను రహస్యముగఁ బోయి పురోచనుండు ల
క్క యింటికగ్ని దరిగొల్పును కావున జాగరూకతతో నుండు
మని చెప్పిరమ్మని చెప్పెను. అంతట నేఁబోయి వారికీయు
దంతంబుదెల్పి వచ్చితి. పదపడి కొన్నిదినంబులకు నొక్కనా
టిరేయి పురోచనుండు దానికగ్నిబెట్టు దినంబెఱింగి, భీముండు
నిద్రజెందక మేల్కని పురోచనుఁడు నిద్రించుచుండఁగాఁ దా
నేదాని కగ్నిరవులుగొల్పి జననీ సోదరులను బిలద్వారమునుం
డి తప్పించి యొకఘోరారణ్యము జేరెను. అంతటనాభవనం
బు దహనంబయ్యె. పురోచనుండు హతుఁడయ్యె. నాటిదినం
బున యాభవనమువాకిట నొక్కనిషాదవనిత యేవురుపుత్రు
లతోఁ బండియుండ వారందరును సందాహుతులైరి. వీరిం
జూచి పాండవులు గతించిరను వార్త బుట్టెను.

కామ—ధర్మదేవతాస్వరూపులగువారికేయాపదలును రాకుండ భగ
వంతుఁడే రక్షించుఁ గాక. తరువాత.

జయం—అట్లా పాండవులావనంబుఁ జేరిరి. అప్పుడు హిడింబయను రాక్ష
సకాంత కామరూపిణియై భీమునికడకేతెంచి తన్నుఁ బరిణయ
మాడుమని కోర నతండు సమ్మతింపకయుండె. అప్పుడు కుం

తీవచనాను సారుఁడై యామెనుఁ గ్రహించి తత్సోదరుండగు హిడింబాసురుని వధించె. సద్యోగర్భంబున భీమునివలన హిడింబకు ఘటోత్కచుండను వాఁడుద్భవించెను.

కామ—తరువాత.

జయం—పిదప వారవ్వనంబువీడి బ్రాహ్మణవేషంబులతో నేకచక్రపురంబున కేగిరి. అచ్చట భీముఁడు బకాసురునివధించి తత్పురవాస్తవ్యుల కానందముఁ గలుగఁ జేసెను.

కామ—తరువాత.

జయం—అచ్చటినుండి ద్రుపదపురంబున కేగి యొక్క బ్రాహ్మణునిగృహంబున బ్రాహ్మణవేషంబులతోఁ గాలపుచ్చుచుండిరి. అప్పుడు ద్రుపదుండు మత్స్యయంత్రముఁ గొట్టిన వానికిఁ దనకూతు నిచ్చి పెండ్లిఁ జేతునని స్వయంవరముఁ జాటించెను. అనేకులు రాజులువచ్చిరి. దుర్యోధనకర్ణులును కృష్ణబలరాములును నేతెంచిరి. కాని ఆయంత్రమును గొట్టుటకు శక్తులుగాకపోయిరి. కృష్ణబలరాములు మాత్రమందుకుఁ బ్రయత్నించలేదు. అప్పుడు సభయందున్న బ్రాహ్మణరూపధరుండగు నర్జునుండు యంత్రమును గొట్టి ద్రౌపదిం గొనెను. ఆసమయంబున దుర్యోధనకర్ణులకును బ్రాహ్మణరూపధరులగు పాండవులకును కయ్యంబుజరిగెను. అందు ధనంజయుఁడు కర్ణునోడించె. కురుబలంబు పురంబునకు మరలిపోయెను. రాజులందరును వెన్నిచ్చిరి. అంతట నక్కాంతను కుంతి యాజ్ఞానుసారంబుగ నేవురును వివాహమయిరి.

కామ—ఓహో! ఇది వింతగానున్నదే. తరువాత నేమైనది.

జయ—ధృతరాష్ట్రుండీవార్తవిని భీష్మద్రోణవిదురప్రేరితుఁడై పాం

డవుల నింద్రప్రస్థపురంబునకుఁ బిలిపించెను.

కామ—తరువాత.

జయం—పదపడి కొన్ని దినంబులకు నర్జునుండు తీర్థయాత్రాపరతంత్రుఁడై యతివేషంబున నేగి ద్వారకాపురంబున గృష్ణునిచే సత్కరింపఁబడి యతని సోదరియగు సుభద్రను వివాహంబాడె. నక్కాంతయందు నభిమన్యుఁడను పుత్రుఁడుద్భవిల్లె.

కామ—ఆహా! ఎట్టి శుభంబులు వినిపించుచుంటివి. తరువాత.

జయం—పదపడి కొన్ని దినంబులకు బాండవులఁ జూడ కృష్ణుఁడు వచ్చినప్పు డతండును నర్జునుండును గలిసి యగ్నిదేవునిచేఁ జక్రకార్ముకాదులుగైకొని ఖాండవవనముదహించిరి. ఆసమయంబున నందున్న మయుని రక్షించినందులకతండు ధర్మజునకొక యపూర్వసభాభవనంబు నిర్మించియిచ్చె. అదినీవు చూడవలెను గాని నేజెప్పశక్యముగాదు.

కామ—ఎప్పుడు హస్తిపురంబున కేగుదునా యని యున్నది. తరువాత.

జయ—తరువాత ధర్మజుండు రాజసూయంబుసేయ సమకట్టి శ్రీకృష్ణుని బిలిపించి యతని యనుజ్ఞనడసెను. యజనమునకు భంగముగలుగకుండ శ్రీకృష్ణ భీమార్జునులు జరాసంధపురంబునకేగి యతనిని వధించిరి. యజ్ఞంబు విఘ్నంబుసేయ సమకట్టిన శిశుపాలుండు కృష్ణుని చక్రముచే హతుండయ్యెను. రాజసూయము మిగుల సొంపుగా చేయఁబడినది.

కామ—అట్టిది నేగనులార జూడలేకపోతినికదా. తరువాత,

జయ—తరువాత, నేను చెప్పుదును. పాండవుల దుఃఖనాటకమారంభమైనది. పాండవుల భాగ్యంబున కసూయపడి యెట్లైనను

వారిని రాజ్యమునుండి వెడలఁగొట్టు తలంపున శకుని ప్రోత్సాహంబున దుర్యోధనుండు మాయాద్యూతంబును బన్ని వారలను హస్తిపురంబునకు రావించి రాజ్యంబును, ధనంబును మొదలుగాఁగలవన్నియుఁ గోల్పుచ్చెను కాని ధృతరాష్ట్రుండు ద్రౌపదికోరిన వరంబులకుగాను నవియన్నియు మరలనిచ్చె. పదపడి కొన్నిదినంబులకు రెండవసారి జూదంబును బన్ని వారిఁబిలిపించి « యందెవ్వరోడుదురో వారు పదేడులు వనవాసంబును నొక్కయేడజ్ఞాతవాసంబును సల్పునట్లు " ప్రతిజ్ఞలొనర్చుకొని మాయాద్యూతంబునఁ బాండవుల నోడించి రాజ్యంబు వెడలఁగొట్టిరి.

కామ—అన్నన్నా ! ఎంతపనిజేసెను. తరువాత.

జయ—ఇట్లాపాండవు లరణ్యంబున కేగి చరింపుచుండ, సాళ్వరాజకన్యకను బెండ్లియాడు తలంపున సైంధవుఁడయ్యడవి మార్గంబునఁబోవుచు నొంటిగా ద్వైతవనమందున్న పాంచాలింజూచి కామింప నామెయందుకు సమ్మతింపకుఁటచే బలవంతంబునఁ దనరథముపైఁ బెట్టుకొని పోవఁ బ్రయత్నింప నామె కేకలువేయ నచ్చటికతిదవ్వున నున్నపాండవులు వానిం బట్టికొని తలఁగొఱిగి పంచశిఖలనుంచి పాండవదాసుఁడనని చెప్పుకొనుమని వదలివేసిరి.

కామ—మంచిప్రాయశ్చిత్తము జరిగినది. తరువాత,

జయం—తరువాత. వనవాసానంతరమునఁ బాండవులెక్కడికి వెళ్ళిరో తెలియదు. కాని యిమ్మత్స్యదేశాధీశునికడ నేవురు పురుషులును, నొక్కకాంతయు గొల్వుచేయు చుండిరనివింటిని.

కామ—వారేపాండవులై యుండరుకదా.

శకుం—అదియే నాకును సందియంబగుచున్నది. ఏలననిన(పాండవుల జాడతీయఁదలంచి, దుర్యోధనుండు విరటుని గోగణంబును బట్టినాఁడు. దానిని విడిపించి తెచ్చుటకు రాజపుత్రుండు తనసోదరికి నృత్యము నేర్పెడి పేడిమూతిఁగల బృహన్నలయనువాని సారథ్యమున కురుబలంబుపైకి వెడలుచున్నాఁడు. పాండవుల యజ్ఞాతవాస దీక్ష నిన్నఁటితోఁ బూర్తియైనది.

కామ—అట్లయినచో మనమును రణరంగంబున కరిగి దూరముగా నిలుచుండి యావిచిత్రములు వీక్షించుదము. రమ్ము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు.)

(ఇది విష్కంభము.)

విరటుని నగరుసమీపమున బయలు.

ఉత్తరుఁడును బృహన్నల రథసమేతంబుగాఁ బ్రవేశించుచున్నా

ఉత్త—

మ. గురుభీష్మార్కతనూజద్రోణికృపము ♦ ఖ్యుల్ సైన్యముంవోలఁగాఁ
కురుభూపాలుఁడు భీతిలేక విలస ♦ ద్గోవర్గముంబట్టెగా
దురమందున్ రిపులన్ గెడంపెదనుతో ♦ డ్తో తెచ్చెదన్ గోవులన్
ద్వరఁగాఁదోలుబృహన్నలా! రథము నే ♦ బాసంచు మెచ్చన్ రిపుల్.

బృహన్నల—రాజకుమారా! అందుకు సందియంబందకుము. ఇదిగో తోలుచుంటిని.

ఉత్త—సారథీ! బృహన్నలా!

ఉ॥ కౌరవవీరవర్గమును ♦ గాంచి కడున్ మనమందు భీతిచేఁ
బాలుకు వైరిసేనలను ♦ భంజన జేసెడి వేళయందు నా

ఘోరరణాంబుధియందున న • కుంఠితధైర్యముతో మునుంగుమీ
కీర్తి దెసల్ వెలింగ్రమది • కిన్ గను మోదము పుట్టునట్లుగన్

బృహ.—ఎంత వెఱ్ఱివాఁడవు. నాకు ధైర్యము సెప్పుచుంటివా.

ఉ॥ కౌరవసేనగాదు త్రిజ • గంబులు నొక్కట నెత్తి వచ్చినన్
బోరున భీతిలేక బరి • పూర్ణ మనోరథసిద్ధి యానటుల్
తేరు నడోలువాఁడను మ • దిన్ భయమందక నీవు వేగమే
యారయ వైరిసేనఁ దును • మా మనుమత్స్యమహీధవాత్మజా॥

ఉత్తర—అట్లయినఁ ద్వరగా రథము పోనిమ్ము.

బృహ.—ఇదిగో తోలుచుంటి. (అనియించుక రథంబునడిపి) ఉత్తరా!

మ॥ అదిగో! కౌరవసేనఁ జూడుము పము • ద్యద్భూరిదర్పంబుతో
నెదురుం జూచుచునున్నదిప్డు మనకై • యింపొందగా నేగిదు
ర్మదులన్ బాఱఁగఁద్రోలి గోనికరమున్ • వళ్లించి నీ తండ్రికిన్
ముదమున్ గూర్పుము పేరు దెల్లఁ బాగడన్ • భూరి ప్రతాపుండవై॥

ఉత్త—(భయముతో)

మ॥ ఇదియా కౌరవరాజసేనయనఁగా • నే జేరఁగా శక్యమే
మదిలో భీతిజనించె దీనిఁ గన ద • ర్పం బేర్చియివ్వారలన్
మదమున్ దూలఁగఁ జేయ నాకు తరమా • మన్నింపుమీ సారథీ
గదియం బోక మరల్పుమా యరదమున్ • గాపాడుమా జీవమున్॥

బృహ.—శౌర్యనిధీ! మత్స్యమహీరమణాత్మజా! ఇదియేట ధైర్యము

తే॥ గీ॥ ఇంటివద్ద శాత్రవులను • గెంటుదంచు
తవిలి వదియించినాఁడవు • ధైర్యమెనగ
నిప్పుడీరీతి భీతిల్ల • నేటికయ్య
పరిహసింపరె నిన్ జూచి • వైరులకట॥

ఉత్త—రిపుజనులు నవ్విన నవ్వనిమ్ము. నేను మాత్రమా కురుసైన్యం

బుద్ధికిఁజాల. రథం బింటికి మరలనిచ్చి నన్ను గాపాడుము.

అర్జు—కుమారా భయమందకుము. రాజైనవాఁడు రణంబున వైరుల జంపుటయు లేక జచ్చుటయు గాని యిట్టి పిఱికితనంబు వహించునా ?

ఉత్తరు—బృహన్నలా ! రణంబనఁగా నృత్య సంగీత మనుకొంటివా. ఇదియుంగాక ముందు సారథిని జంపియే పిదప రథికుని జంపుదురు. నిన్ను నిష్కారణంబుగాఁ గౌరవుల వాతంబడవేయ నామనంబు సమ్మతింపదు.

అర్జు—అయ్యా ! నన్నుంగూర్చి నీవావంతయు భయపడకుము. చతుర్దశభువనంబు లొక్కపెట్టున నెత్తి వచ్చినను నేజడియువాఁడను గాను. రమ్ము. వైరులఁదాకుదము.

ఉత్త—బృహన్నలా ! నీకు నమస్కరించెదను. నాయందుదయయుంచి రథంబు మరల్పుము. మాతలిదండ్రులకు నేనొక్కఁడనేపుత్రుఁడ నేనురణంబున నీల్గితినేని నాకై కడువిలపింతురు.

అర్జు—పోనిమ్ము. నీవేమియు జేయనక్కరలేదు. సంగరభారము నేను పూనెదను.

ఉత్త—నీవెన్నిచెప్పినను సరే. నేనుమాత్రము రాఁజాలను.

అర్జు—(తనలో) ఇతండెంత చెప్పినను వినకున్నవాఁడు. అయినను నిట్లు చెప్పెదను. (ప్రకాశముగా) కుమారా పురంబున గౌరవులం గెల్చి గోబృందంబు మరలించికొని వత్తునని చెప్పి యిప్పుడు రిపుసైన్యంబుంగని భయపడి పురంబుజేరితిమేని పౌరులు నవ్వుదురు. కావున నీవు సారథివై రథంబునడుపుము. నేనురథినై సంగరంబొనర్చి గోవులను మరలించెద.

ఉత్త—అయ్యా ! నృత్యగీతాభినయంబుల నేర్చిన నీవు సంగరంబందు

చరింప గలుగుదుమని చెప్పుట మిగుల యాశ్చర్యముగానున్నది.

బృహ—రాజనందనా! ఇందుకు సందియుంబందకుము.

క. వినుమీ! యుత్తర! మునుపా
ధనంజయుఁడు ఖాండవమును ♦ దహియించెడిచోన్
నను సారథిగాఁ గొనిచన
మనమున భయమేటికయ్యె ♦ వగరనడంపఁగా.

ఉత్త—అయ్యా! ధనంజయుఁ డన్న జ్ఞాపకమువచ్చినది. ఆపాండవులి ప్పుడెందున్నవారో కదా. వారు మాకు బందుగులుసుమా. ధర్మదేవతాస్వరూపుండగు ధర్మరాజెచ్చటనుండెనో, నిర్వ్యాక పరాక్రముండగుభీముఁడేమి సేయుచుండెనో, శాంతమూర్తియు, దేవతలచే ననేకశస్త్రంబులువడసిన మహాశౌర్యంబును వగు నర్జునుండెచ్చటనుండెనో, సుందరాకారులగు మాద్రీతనయులెట్లు కాలంబు గడుపుచుండిరో, యెన్నఁడును నెండకన్నను వానకన్నను నెఱుంగని మహాపతివ్రతాశిరోమణియగు ద్రౌపదీదేవి యెట్టులుండెనో కదా. పాపము, అతికౄరులగు కౌరవులమూలమున వారికెట్టి యిక్కట్లు ప్రాప్తించెను. (అనివిచారించుచున్నాఁడు.)

బృహ—(తనలో) నిన్నటితో మాయజ్ఞాతవాసదీక్షపూర్తి యైనది. ఇప్పుడు మాసంగతి నీతనితోఁ జెప్పితినేని మరింతరణోత్సాహుండగును. (ప్రకాశముగా) రాజకుమారా! వారింగూర్చి నీవు చింతింపవలదు. వారందరును క్షేమంబుగనే యున్నవారు.

ఉత్త—ఆహా! ఏమి మాభాగ్యము.

బృహ—కుమారా! ఆశమీవృక్షంబుపైన పాండవులు తమయాయు

ధంబుల దాచినారు. అంతట్టనుని గాండీవంబుఁగైకొని మనము
రిపులంగెల్చెదము. అదిగో! అవృక్షంబెక్కి యాశవంబులనిటు
తెమ్ము.

ఉత్త—(వృక్షంబుసమీపించి శవాకారంబునమున్న శస్త్రములంజూచి)
బృహన్నలా! నేను రాజపుత్రుఁడను శవము నెట్లులంటుదును.

బృహ—కుమారా! అదిశవాకారంబునఁ జేయఁబడి యుట్లుంచఁబడెను.
గాని నిజమైన శవంబుగాదు. సందియంబందకనందు గాండీ
వము దీసి తక్కినవి యెప్పటియట్లులుంచుము.

ఉత్త—(గాండీవమును దెచ్చి యర్జునున కిచ్చును.)

బృహ—చూచితివా యుత్తరా. ఇది యర్జునుండు పట్టు గాండీవము.

ఉత్త—అయ్యా! ఇప్పుడామహాత్ములగు పాండవులెందున్నారో తెలిపి
నాసంతాపము బాపఁగోరెదను.

బృహ—వారిక్షేమంబు వినుటకు తొందరపడుచుంటివి. కాన నిజంబు
దెల్పెద వినుము.

సీ॥ మునివృత్తిఁబూనిమీ ♦ జనకు సేవించెడి
యాకంకుభట్టె ధ ♦ ర్మాత్మజుండు
బలపరాక్రమమేది ♦ వంటలవాఁడౌచుఁ
బఱఁగుచుండినవాఁడు ♦ వాయుసుతుఁడు
అశ్వశిక్షకుఁడయి ♦ యవనీశుఁగొల్చుచు
నలరెడుమాద్రీసు ♦ తాగ్రజుండు
గోపాలకుండయి ♦ భూపాలుఁగొల్చుతం
త్రీపాలుఁడేసహ ♦ దేవుఁడుమఱి
తే॥గీ॥ మాలినియనంగనొక్కనా ♦ మంబుదాల్చి
సీమతల్లిని సేవించు ♦ సీరజాక్షి.

పాండవులపత్ని ద్రుపద భూ ♦ పాల పుత్రి
యుత్తరా! వారలిట్టుల ♦ నొప్పుచుండ్రి ॥

తే॥ గీ॥ పశుపతినిగెల్చి ఖాండవ ♦ వనముగాల్చి
నట్టిశూరుఁడ విజయుఁడ ♦ నాదునేన
యిట్లుమీతండ్రిగొల్చుచు ♦ నలరుచుండి
నరవిఁగడపితిమయ్యాయ ♦ జ్ఞాతదీక్ష ॥

ఉత్త—(ఆశ్చర్యముతో) ఏమీ! పాండవులు మాకడనేయున్నారా. ఎన్నఁడు నెఱుంగజాలనైతినే. అయ్యా ! అర్జునుఁడవు నీవేనా నేను నమ్మజాలకుంటి. ఆతనికిఁబది నామంబులుగలవు. అవివివరించి చెప్పుచు నెందుకు కలిగిన వ్యాపదింపుము.

అర్జు—నీకు నమ్మకము బుట్టలేదా వినుము. అర్జునుఁడు, ఫల్గునుఁడు, పార్థుఁడు, కిరీటి, శ్వేతవాహనుఁడు, భీభత్సుఁడు, జిష్ణుఁడు, సవ్యసాచి, ధనంజయుఁడు నను పదినామంబులు నాకుఁ గలవు. రాజులనందరంగెలిచి ధనంబు గొనుటచే ధనంజయుఁడనైతి. వాహనంబులు తెల్లని వగుటచే శ్వేతవాహనుండనైతి. ఇంద్రుఁడిచ్చిన కిరీటంబు ధరించుటచేఁ గిరీటినైతి. రణంబున నైరులకుభీభత్సుఁడనై కన్పట్టుచుండుటచే భీభత్సుఁడనైతి. ఖండనంబున రెండు చేతులచేతను గాండీవప్రయోగము చేయఁ గలుగుటచే గాండీవినైతి అర్జున వర్ణుండనగుటచే నర్జుండనైతి. ఉత్తర ఫల్గుణిం జనించుటచే ఫల్గునుండనైతి. సమరంబున నయ్యమరులైనను నన్నుదాఁక జాలకపోవుటచే జిష్ణుఁడనైతి. మాతల్లిపృథ యనునామంబుండుటచేఁబార్థుఁడనైతి. ఇదిగో నానిజరూపము (నిజరూపు దగును)

ఉత్త—(భక్తిపూర్వకముగా నమస్కరించి) మహానుభావా ! నన్ను తే

మింపుము. నిన్నెఱుఁగక నీయందపరాధము గావించితి,

అర్జు—కుమారా! లెమ్ము, ఇంక నీవు సారథివిగమ్ము. నేను రథినై కురు బలంబుల గెలిచి గోవుల మరలించెద.

ఉత్త—అయ్యా! నీకీ పేడిరూపంబేల ప్రాప్తించెను.

అర్జు.—వత్సా! మున్ను తీర్థయాత్రాపరతంత్రుఁడనై యింద్రలోకంబున కేగ నక్కడయూర్వశి నన్నుగామింప, నందుల కొడంబడకుండుటచే నామె నాకీ శాపమిచ్చినది. అప్పుడింద్రుఁడీ శాపంబజ్ఞాతవాస సమయంబున నక్కరకు వచ్చునని చెప్పెను! ఇంక సందియంబందక రథంబెక్కుము. (అనిరథమెక్కును. ఉత్తరుఁడు సారథి యగును.)

(ఇరువురును నిష్క్రమించుచున్నారు.)

ఇది ద్వితీయాంకము.

శ్రీ మత్పరదేవతాయై నమః

హస్తినాపురము.

తృతీయాంకము.

(ఒక భటుడు ప్రవేశించుచున్నాఁడు)

భటుడు—(తనలో) ఆహా! ధర్మదేవతాస్వరూపులగు పాండవులం గాంచుటంజేసి నాజన్మము సార్థకత్వము వహించినది.

(మఱియొక భటుఁడు ప్రవేశించుచున్నాఁడు)

ద్వితీయ—ఓయీ! నర్తనశాలలో బృహన్నల కానుపించదేమి

ప్రథమ—ఇంకను బృహన్నలయనియే తలంచుచుంటివా. కాదునుమీ. మనరాజుగారి యాస్థానంబునఁ గొలువున్న యేవురు పురుషులును, పాండవులును సుదేష్ణకడ గొలువుజేయుచున్నమాలిని ద్రౌపదియును సుమా. నిన్నటిదినంబున నుత్తరునితో గోబృందంబు మరల్చుటకు వెళ్లిన యాతడు ధనంజయుఁడు కౌరవులంగెల్చి గోవులను మరల్చుకొనివచ్చెను, పాండవులయజ్ఞాతవాసము నిన్నటితో బూర్తియైనది. వారిం జూడ

శ్రీకృష్ణ బలరాములు వచ్చియున్నారు. మనరాజుగారి కుమార్తెయగు నుత్తరను సుభద్రాసూనుండగు నభిమన్యున కిచ్చి వివాహము గావించిరి. పాండవులు శ్రీకృష్ణసహితులై సభఁదీర్చియుండిరి గావున నట కేగుదము రమ్ము.

(ఇరువురు నిష్క్రమించుచున్నారు)

ఇది విష్కంభము.

(శ్రీకృష్ణుఁడు-ధర్మభీమార్జున నకుల సహదేవులు ద్రౌపది ప్రవేశము.)

ధర్మ—జగద్బాంధవా! చిన్నతనంబునుండియు గౌరవులు మమ్మునీట ద్రోయించినను, విషాన్నంబుభుజింపఁజేసినను, లక్కయింటం బ్రవేశపెట్టిదానిం గాల్చినను, మాయాద్యూతంబున మమ్మోడించి, నిండు సభయందు పాంచాలరాజతనయాకేశాంబరాకర్షణులై యెగడినను, బండ్రెండు వత్సరంబులు వనవాసంబును నొక్కయేఁడజ్ఞాతవాసంబు జేయించినను. ధర్మపథంబునకు లోఁబడిసైరించి యూరకుంటిమి. అజ్ఞాతవాసానంతరంబున మాయర్ధరాజ్యభాగంబు నొసంగుదుమని వారెనుడివిరి కదా. దేవా! యదునందనా!

తే. గీ. ఆపదలఁదొలగించి య ♦ హర్నిశంబు
మమ్ముఁ గాపాడు చుండి శు ♦ భంబులొదవ
జేయు; నిన్నుఁ జూపించితా ♦ జేరదివికి
ధన్యగుణ తేజుఁడైన యా ♦ పాండురాజు.

మిత్రుని కార్యంబు నెఱవేర్చుటకుఁ దగినసమయంబువచ్చినది. నీకారణంబున నవినీతుండగు సుయోధనునితోఁ బోరాటంబువాని సుఖంచెదము. మేమునీకుఁ బ్రద్యుమ్నాదులతోడివారము. మాకుఁ

గీములు రాకుండ పరిరక్షించు భారంబు నీభుజస్కంధముపైఁ బెట్టితిమి.

కృష్ణ—

శా. నీకున్ మేలును గూర్చుచుండుతలపే • నేనెప్పుడీక్షించెదన్
నాకున్ దెల్పును మానసంబు నిరతన్ • భావింపఁగా నేటికిన్
మీ కార్యంబది యెట్టిదైననిపుడే • మేలెంచి కానించెదన్
రాకాపూర్ణయశోవిశాలగుణధు • ర్యా! ధర్మరాజాగ్రణీ!

ధర్మ—బావా! నీవు హస్తినాపురంబునకేగి ధృతరాష్ట్రునితోడను, భీష్మాదులతోడను, తగినవిధంబున సంభాషించి సంధిఁ జేసికొనునట్లు చేయుటకై వేడుచున్నాఁడ. ఇప్పటివారెల్ల వినుచుండ మొన్న సంజయుండు వచ్చినప్పుడు మాకైదూళ్ళిచ్చినఁ జాలునని వక్కాణించియుంటి. ఇందుకెప్పుడును దప్పను.

తే. గీ. కౌరవేంద్రుఁడు మాయందుఁ • గరుణఁ బూని
యంతమాత్ర మీయఁగ నెంచ • డయ్యె మదిని
కూటికే కదా యైదూళ్ళు • గోరియుంటి
కౌరవులు మేము శ్రీఁ గాంచి • కలసి మెలఁగ.

అక్కటా! పగతురనైననేమి. ఇతరులనైననేమి. రాజ్యంబునకై చంపనేల. వేరొక్కమార్గంబేదియు లేదా. బంధువులను సంపదకై వధించి పిదపవచ్చెడు నిందాభరంబు భరింపఁజాల. వంశనాశనంబగుట నామతంబు గాదు. మనకే జయంబులభించునని యెవ్వఁడు నిశ్చయింపఁగలుగును. రణంబున జయాపజయంబులు దైవాధీనములు. కావున నాప్రార్థనమాలకించి యెట్లయినను మాకును వారికి సంధి ఘటింపుము.

కృష్ణ—ధర్మనందనా! నీవు చెప్పినట్లు సేయుటకు సంసిద్ధుఁడనై యున్నాఁడను. మొన్న సంజయుండు చెప్పినపలుకులును నీవు చెప్పిన పలు

కులును వింటిని. నీమనంబు ధర్మపథంబునందు వర్తింపు చున్నది. వారిపక్షంబున ద్రోణభీష్ములున్నవారని కడుగర్వించి యున్నారు.

మ॥ గురుభీష్మాదులు గల్గియున్నసభలోఁ ♦ గొంకేమియుం లేక నే
దురభిప్రాయులు దుర్మదాంధులు మహా ♦ దోర్గర్వులాకౌరవుల్
తరుణిన్ భంగముచేసియున్ బిదపస్వాం ♦ తంబఁదు శాంతించి రే
కరుణన్ జూచెదరేల వారియెడలన్ ♦ క్ష్మాపాలచూడామణీ ॥

కపటంపు జూదంబున మిమ్మోర్మించి యరణ్యంబులకు బంపు నపుడు శకుని కర్ణదుశ్శాసనులు పలికిన పలుకుల నుగ్గడింపఁదరమా! పెక్కుమంది ధార్తరాష్ట్రుల నిందింపుచుఁ బాండవులు బలపరాక్ర మసంపన్నులై యుండియు, ధర్మమార్గాను వర్తనులగుటచే వనం బుల కేగుచుండిరని మిమ్మెంతమందియో భూషించిరి. వైరుల నిర్జించి రాజ్యంబుగొనుట క్షత్రియధర్మమే అయినను నీపంపున హాస్తినాపురంబున కేగి,

తే॥ గీ॥ బంధువర్గంబు హితులుసా ♦ మంతనృపులు
భక్తిమీరఁగ సేవింప ♦ భవ్యమతిని
నిండుపేరోలగంబున ♦ నుండుకౌర
వేంద్రుతోడఁబలుకువాఁడ ♦ నింపుమీర
సంధియొనఁగూడుమార్గంబు ♦ జక్కనెఱిఁగి ॥

అందులకుఁ గౌరవులు సమ్మతించిరేని సర్వజన సమ్మతంబై బఱగు. కాకున్నచో లోకులు వారినే గర్హింతురు. నాశక్తినంతయు వినియోగపఱచి సంధిఁగావింపఁ బ్రయత్నించెద. అట్లు కాకున్నచో వారిబలాబలంబుల నెఱింగి మీకు జయంబొనఁగూడు మార్గం బాలోచించెదఁ.

ధర్మ—దేవకీనందనా ! మాకిదియే పదివేలు

తే॥ గీ॥ పక్షపాతంబుమానెన • మానుమయ్య
యిరుతెఱంగులక్షేమంబు • నెంచుమయ్య
భీష్ముఁడాదిగవారెల్ల • వినుచునుండ
వారిబుద్ధికిఁదగునట్లు • పలుకుమయ్య ॥

అట్లయినచో నిన్నును మమ్మును లోకంబు మెచ్చుకొందురు.

మ॥ కురురాజేంద్రజుఁడౌసుయోధనుఁడునె • గ్గుల్ సల్పఁగా నెంచి,ము
మ్మరుఁడై నీవచనంబులన్ విననిచో • సంధాపథం జెందు మన్
సనగన్ రాకు విచిత్రవీర్యజుఁడు మె • చ్చం జెప్పియీ పాండవుల్
కరుణామూర్తులటంచు నెల్లజగముల్ • చాటన్ బ్రయత్నింపుమా

దేవా ? వేయేటికి ? అన్నిటికిని నీవేయుంటివి. నీవేగతియని మముఁ దలంచితివో యట్లుగాపింపుము.

కృష్ణు—ధర్మనందనా ! నాకనేకంబులగు కయ్యపు శకునంబులగుచున్నవి. రణంబుతప్పదని తోచుచున్నది. కావున చతురంగ బలంబుల నాయత్తపఱచి సమరసన్నాహంబున నుండుము.

భీము—కృష్ణా ! రణంబుసేయుటకు జంకుదుమేమా యని మమ్ము వెఱపించుటకిట్లుపలుకుచుంటివా. అట్లన్నదును తలంపకుము. ధృతరాష్ట్రుండు చెప్పినచో నొప్పున జేయును. సుయోధనుఁడు నీవుచెప్పినట్లు ప్రవర్తింపఁడని నాకుదోచును.

మ॥ అలభీష్మాదులుగూడియున్నసభలో • నాద్రౌపదీకాంతనున్
బలుబాముల్ బడఁజేసినట్టితులువల్ • పాపాత్మకుల్ వారు, నీ
పలుకింతేనియుసమ్మతింపకయె గర్వం • బ్చేసిన్నకూడన్
సిలుగుల్ బెట్టఁగ నెంతురంచుమదిలో • జింతించెదన్ మాధవా॥

వ॥ నన్ను వధింతునని యీదురాత్ముఁడు సరసంబున బల్కుచుండు.

అట్టి నీచసుయోధనునితో సంధిపొసంగునా. ఆతనిమూలంబుననే మనవంశంబున కిట్టియపకీర్తి వచ్చినది. ఆతండు కులక్షయంబునకుఁ గారణుండు కాఁడనియు సద్గుణమూర్తి యనియుఁ బేరుఁ దెప్పింపుము.

ద్రౌప — నాథా ! ఆసుయోధనుం డేమి చేసెను. బలంబు దక్కి యూరకున్న మిమ్ము నవలెను కదా.

భీము —

మ॥ తరుణీ ! సంగరరంగమందు రిపులన్ ♦ దర్పంబునం బేర్చుచున్
గురుధైర్యంబునఁ జెండఁజాలెడి మహా ♦ కోదండపాండిత్యమున్
గరిమన్ జాల్చియు నూరకుండవలసెన్ ♦ గాదే లతాంగి ! యుధి
ష్ఠిరభూపాలుని శాంతభావమునకున్ ♦ జిత్తంబునం జంకుచున్ ॥

అందుకు మమ్ము దూరనేల. (కృష్ణునితో) బావా ! నీవు కురుసభకేఁగి నిండోలగంబున భీష్మ ద్రోణ కృపాచార్య వీరపరివేష్టితంబై యున్న ధృతరాష్ట్రునితో సుయోధనుండు వినుచుండ నావచనంబులుగా నిట్లు పలుకుము.

తే॥ గీ॥ అన్నదమ్ములు సుతులమై ♦ యలరు మనకు
నిట్టిపోరాట మూసించు ♦ టెట్టి తలఁపు
రాజ్యమునకు నై ఘోరసం ♦ గ్రామ మేల
పెద్దవారివాక్యంబుల ♦ వినుమ యనుజ॥

ద్రౌప — నాథా ! మిమ్ము దూరలేదు. అలనాఁడు నిండుసభయందు.

మ॥ గురుభీష్మాదులు రాజులుం హితులనే ♦ కుల్ గాంచుచుండంగ, దు
ష్కరుఁడై ద్రౌపదివల్వలొల్చిన జడున్ ♦ గారుణ్యహీనాత్మునా
కురురాజానుజు దున్నసేమ నసురుల్ ♦ గోల్పుచ్చి, వేవేగ, త
ద్వరవక్షస్స్థలరక్తబిందువుల నా ♦ స్వాదింతు నుగ్రాకృతిన్ ॥

ఆసమయమున నన్నారుపప్రదేశంబునఁ గూర్చుండరమ్మని సైగఁ

చేసిన సుయోధనుని భగ్నోరుతరోరుఁ జేయుదు ననియుఁ బ్రతిజ్ఞఁజేసితిరి. అదిమరచియుంటిరా.

కృష్ణు—(భీమునితో) బావా?

చ॥ సమరముసేయువాఁడనని ♦ చక్కటులన్ వచియించి, చిత్తమం
తమితభయంబు జెందియిటు ♦ లక్కటధైర్యముఁ గోలుపోయి యా
కుమతులతోడ సంధిఁదగఁ ♦ గూర్పు మటంచునుఁ జెప్పదేల, నీ
విమలబలంబు తెల్లమయె ♦ వీరచరిత్రుఁడవిట్టులాడు దే॥

ఆహా? ఎన్నఁడును వెలిపననెట్టిదో యెఱుంగవు. ఇప్పుడిట్లు జడిసితివేల.

భీము—కృష్ణా! ఏమంటివి? నాబలం బెఱింగియు నీరీతిఁబల్కఁ బాడియా?

మ॥ రణ మన్నన్ వెనుదీయనెన్నఁడును సం ♦ గ్రామంబులో శత్రుమా
రణమన్నన్ మదినుత్సహింతునుకదా ♦ రాజద్బలాటోపతన్
ఘన తేరుల్ వడినుగ్గుసేతు కరులన్ ♦ ఖండింతు వెస్టియకన్
గుణపూర్ణుండవు నిట్టులాడఁదగునే ♦ గోపాలచూడామణీ॥

(కౌరవులనుద్దేశించి) ఆ! దురాత్ములారా! కౌరవరాజకుమారులారా?

శా॥ ఉద్దండాది విఖండ నక్షమమహో ♦ ద్యద్ధప్రసిద్ధప్రభా
బద్ధానమ్రద్భుజదండమండితగదా ♦ పాతాహతిన్ మీతలల్
బ్రద్దల్ జేసెద భూతజాలముమదిన్ ♦ బాగంచుఁ గీర్తింప. నా
గ్రద్దల్ మెక్కఁగ మాంసఖండచయముల్ ♦ ఖండించివేతున్ వడిన్॥

(అనిపోవుచున్నాడు)

అర్జు—(భీమునిఁ బట్టికొని) అగ్రజా! శాంతింపుము, శాంతింపుము. అన్నగారెట్లు శాంతివహించియుండిరో చూడుము.

భీము—అన్నగారి ధర్మవాక్యములు వినుటచేతనే యింతవరకువచ్చినది

ధర్మ—ముకుందా!

తే॥ గీ॥ పగను దిగనాడి నాయందు • భక్తికతన
సంకెలలయందుఁ జిక్కఁగ • జంబుభాతి
నూరకున్న వాయుజుని ని • ర్వీరునిపుడు
రెచ్చఁగొట్టెదవేల సు • శ్రీగుణాఢ్య॥

కృష్ణు—(భీమునిం జేరి) బావా? భీమసేనా? నీమనం బెట్లుండునో కనుంగొనుటకై యిట్లన్నమాత్రంబుననే నీకుఁ గోపమేలజనించెను. ఆహా! ఎంతసరసుండవు. ఆకురురాజకుమార శుష్కగహనంబు దహించుటకు నీవుగాక వేరొకరు శక్తులగుదురా? చాలు. చాలు. శాంతిం జెందుము.

భీము—(శాంతివహించుచున్నాఁడు)

అర్జు—(కృష్ణునవలోకించి) చెప్పవలసినదంతయు నగ్రజుండును భీముండును చెప్పినారు. నేనునుఁ గొన్ని పలుకులు జెప్పవలసి యున్నవి.

మ॥ ధృతరాష్ట్రుండతికష్టమానసుఁడగా • శ్రీభాగమీయంగఁ దా
మతిఁజింతించునె వానిసూనుఁడును • దురాత్ముండు సంధించునే
కుతుకంబూనితి వీవుసంధికొఱకై • గోవింద! మాయస్త్రసం
తతిస్వస్థానమునందునుండునటులన్ • గావింపఁగాఁ(మొక్కెదన్॥

దేవా? నీవుచేయఁబోవు కార్యంబునకు సాధారణంబుగ భంగముగలుఁగదు. మున్ముల ననేకభంగులఁ బరాభవించిన కౌరవులు వధ్యులనుటకేమియు సందియము లేదు. అయినను మాయర్ధరాజ్యంబు మాకొసంగునట్లు సంధిగావింపుము.

కృష్ణు—సాధ్యమగునంతవరకు సంధిఁగావింప యత్నించెదను. దైవకార్యంబెట్లున్నదో తెలియదు. మనకానుయోధనుండర్ధరాజ్యభా

గం బిచ్చు భాగ్యంబుండినయెడల మీరీయిడుములఁ గుడువనేల
అది యట్లుండును. విరటుని గోబృందంబును వారుపట్టునప్పు
డు నీవేగఁగా భీష్ముండు దుర్యోధనుని వీక్షించి "ఆవచ్చువాఁ
డు ఫల్గునుండు. అతనితో మనము గెల్చుట దుర్లభము. కా
వున సంధిఁ జేసికొనుట యుచిత" మ పలికిన, దుర్యోధనుండం
దులకుఁ బ్రత్యుత్తరంబుగ "పితామహా! మనకును బాండు
నందనులకును, సంధిపొసంగుటెట్లు? నేను రాజ్యభాగంబు నొ
సంగను. సమరంబుఁ జేసి జయంబుఁ గాంచెద" నని పలికె
ను. అయినను నాదుర్మదుని గుణదోషంబులతో మనకేమిప
నియున్నది. ధర్మరాజు యానతిప్రకారంబు గావించుటయే
నాకు ముఖ్యంబై యున్నది.

అర్జు—బావా? నేయేటికి? అర్ధరాజ్యభాగంబిచ్చినచో నిమ్మనుము లే
దేని రణంబునకు సంసిద్ధులై యుండుఁడని చెప్పుము.

నకు—దేవా! ధర్మభీమార్జునులు నీకుఁ జెప్పినదంతయు నిజంబే. మా
మనంబులు మాత్రము వనవాసంబున నున్నభంగిఁ గాక మిగు
ల తీవ్రత వహించియున్నవి. సంధిజేసికొను తలంపే వారికున్న
యెడలఁ గోగ్రహణంబునాటను వారిమనంబులేల మెత్తపడకుం
డును. భవత్కారుణ్యంబున నేకాదశాక్షౌహిణీబలంబులు మనప
క్షముచేరియున్నవి. వీరులందరును రణంబున కెదురు చూచు
చున్నారు.

సహ—తే॥ గీ॥ నీవుపోవుచుంటివిగాని ♦ నిజముదలఁప
ధార్తరాష్ట్రు లెక్కడమన ♦ ధరణిభాగ
మిచ్చు టెక్కడ యనిసేయ ♦ నిచగించి
బలము గూర్చుకొనిరటంచు ♦ వార్తవింటి॥

మా చేతులలో సుయోధనుండు నశింపవలయునన్న కోర్కె ఫుంఖీభూతమై యున్నది. పదమూఁడేడులు మీరు చెప్పినట్లు వనవాస యజ్ఞాతవాసంబులఁ బూర్తిఁ జేసితిమి కాన మాయర్ధరాజ్యంబు మా కొసంగుఁడు. అటు కాదందురేని యింక మీ యాటలు సాగవని రూఢిగాఁ గౌరవులకుం దెల్పుము

కృష్ణు—సహదేవా! నీవు చెప్పిన పలుకులెంతయుఁ బాగున్నవి.

ద్రౌప—కృష్ణా! నావిన్నపము గూడ నొక్కించుక యాలించుము. నీదయాదృష్టి నాపైఁ గూడఁ బ్రసరింపఁ జేయుము. అంతటి మహాకష్టములఁ బెట్టి యా కౌరవులు మొన్న సంజయుని బుత్తెంచిరి. ఆహా! ఎంత చక్కగనున్నది. అంతమాత్రమునకే యుధిష్ఠిరభూపతి నైదూళ్ళిచ్చిన జాలునని పలుకుచున్నాఁడు. ఆ సుయోధనుం డైదూళ్ళనీయఁడు. మీరు వారిని నొంచనులేరు. వారిపట్ల మనము దయ దల్పుటకు బ్రహ్మణులా! సద్గుణంబులు లేనియా సుయోధనుండు నీమాటలు విననేని మరింత దురభిమానియై వర్తించునుకదా! అచ్చటివారు సమరకాంక్షులై యుండినను మీరు వనంబులకేగుదురుగాని సంగరంబు సేయరు. నేనిటులంటినని నీవేమియుఁదలంపకుము. నీవును రాజును దమ్ములును మీ యిచ్చవచ్చినట్టులాలోచించుకొనిరి కదా! మీ సుజనత్వము చెడకుండ సంధి గావించుకొనుఁడు. జనార్దనా! కౌరవులయందుండు నాగ్రహము చేత గొన్ని యెఱిఁగి యెఱుగని కారులఱచితిని. క్షమింపుము. వరంబున జన్మించి, భరతవంశంబు జొచ్చి, పాండురాజునకుఁ గోడలనై, బలపరాక్రమవంతులగు పుత్రులం బడసి, సహజన్ముల ప్రాపుగాంచి, యుండినను నాకీ ముప్పులు దప్పినవి కావు. నీవు నన్ను సుభద్రకంటె నెక్కుఁడు ప్రేమతోఁ జూచుచుందువు, అట్టిమెడ,

రాజసూయాధ్వరంబున పావనంబైన మదీయవేణినొక్క దురాత్ముఁడు నిండుసభలోఁ బట్టి యీడ్చెను. ఆసభలోనికిఁ దుశ్శాసనుండు నన్నీడ్చికొని వచ్చినప్పుడు భుజబల సముద్రులగుపాండవులేవురును శౌర్యంబుదక్కి చిత్రప్రతిమలవలెఁ జూచుచు నూరకుండిరి. ఆకౌరవసభయందొక్కఁడును దుశ్శాసనునివారింపడయ్యెను కదా. కృష్ణా! పాపాత్ములను, పరధనపరకాంతాపహరణాసక్తులను దండించుట పాపంబని దలంచితివా, ఇట్టి పాపకృత్యంబులఁ జేయుచున్నవారిని శిక్షింపక విడిచినచో నిఁక సన్యాయమే ధరాతలము పాలించును. పతివ్రతాశిరోమణుల మానసంరక్షణంబునకు మార్గమే లేదు. జనార్దనా! పాపుండగు సుయోధనుండింకను దయదలఁచదగినవాఁడే యనినీకు దోఁచెనా! దుష్టులగు కౌరవులపట్లఁ గృపసహింపకుఁడని ప్రార్థించుచున్నాను. ఒకవేళ పరాక్రమవంతులగు మత్పతులూరకున్నను, నాజనకుండు, సోదరులును, బుత్త్రులేవురును నాపరాభవంబునకుఁ బ్రతీకారము జేసితీరెదరు.

కృష్ణు—సోదరీ! చింతింపకుము. సంధియగునని తలంచుట కలలోని వార్త.

మ॥ తరుణీ! చింతిలనేల చిత్తమునమో • దంబారఁగా నీయుధి
ష్ఠిర భూపాలుఁడు బంపభీముఁ జెలమిన్ • జేదోషుగావింపని
వ్యాళశస్త్రాస్త్రవిశారదుండయినఁ బీ • భత్సుంపు నేతేరఁగా
గురుసంతానముఁ గూల్చి యిత్తునవనిన్ • గుందంగనీ కేటికిన్!

(అలవరినిఁ జూచి) బావలారా! ఇంక నాకు హస్తిపురంబునకు నేగుటకు నాజ్ఞ నీయుఁడు.

ధర్మ—మొదట నిన్నక్కడకుఁ బంపఁ బ్రాధేయించితిని గాని యిప్పుడు ని

న్నుఁ బంపుటకు నామనంబు సమ్మతింపకున్నది. నిన్ను వారేమి చేయుదురో యని మనంబున సందియంబందుచున్నాఁడ. నీవు సంకటపడుటవలన మాకులభించెడిది దేవపదవియైనను నేనొల్లను. కావున నీవేగవలదు.

కృష్ణు—ధర్మనందనా! నీవందుకు భీతిఁ జెందకుము. నేనలిగితినేని నన్ను మార్కొనన నెవ్వరోపుదురు. కావున సందియంబందకుఁడు. సాత్యకీసమేతుండనై యేగివచ్చెదను. ప్రయాణసన్నాహంబాచరించుకొనవలయును. రండు.

(అందఱు నిష్క్రమించుచున్నారు)

(ఇది తృతీయాంకము)

—•—

శ్రీమత్పరదేవతాయై నమః

హస్తినాపురము.

చతుర్థాంకము.

—: o :—

(ఉలూకుఁడు. వసంతుఁడు. చెరియొక ప్రక్కనుండి ప్రవేశించుచున్నారు)

వసం—ఉలూకా! ఎక్కడికింతతొందరఁగా బోవుచుంటివి?

ఉలూ—పాండవులదండనుండి శ్రీకృష్ణుఁడు కురుపాండవులకు సంధిగావింపఁ బ్రయత్నింపనెంచి, రాయభారియై వచ్చినాఁడు. ఇప్పుడా మహాత్ముఁడు ధృతరాష్ట్రుని సభకేతెంచును. సభాభవనమలంకరించుటకేగుచున్నాను.

వసం—ఏమేమీ! కృష్ణుఁడే స్వయముగా దూతయై వచ్చినాఁడా? అట్లైనచోఁ గార్యము నెఱవేఱుటకేమి సందియముకలదు. మిత్రమా! ఆమహాను భావుఁడెప్పుడిచ్చటకు విచ్చేసెను. ఇప్పుడెచ్చటనున్నాఁడు.

ఉలూ—నిన్ననేతెంచినాఁడు, ఇప్పుడు విదురునింటనున్నాఁడు.

వసం—దుర్యోధనాదులాతనిని వారిమందిరంబునకుఁ గొనిపోలేదా.

ఉలూ—అట్లు తటస్థించలేదు,

వసం—ఎందుచేత? కృష్ణుండిచ్చటకు వచ్చినప్పటినుండియుఁ జరిగిన సంగతి నొక్కింత సవిస్తరంబుగఁ దెలిపి నాడెందంబున కానందంబుఁ గూర్పుము.

ఉలూ.—ఆలస్యమగుచున్నది. త్వరగా సెగవలెను. అయినను శ్రీకృష్ణుని సంగతి వినుటకుఁ గుతూహలాయత్తచిత్తుండవై యుంటివి కానఁ జెప్పెద. కృష్ణుఁడు పాండవులచే ననుజ్ఞఁ బొంది వచ్చుచు మార్గమధ్యంబున నారదాదిమహామునులఁ గలిసికొని సంభాషించి యనంతరంబు గుశస్థలంబుఁ జేరి యక్కడ నొకదినము విశ్రమించి, పిదప మనపురంబునకే తెంచుచున్నాఁడని వేగుచారులవలనవిని మన ధృతరాష్ట్రభూపతి యాతనిరాకకుసంతోషసూచనార్థంబై పురంబెల్ల శృంగారింప నాజ్ఞాపించి విదురాదులంబిలిచి నిండోలగంబున నాసీనుండై విదురు నవలోకించి విదురా? కృష్ణుండిక్కడకుఁ బాండవకార్యార్థియై వచ్చుచున్నాఁడఁట. గావున నాతనికి వివిధమణిభూషణంబులును, భద్రాసనజంబులును, ననేకంబుల నిత్తును. మనయింటఁగాని సుయోధన దుశ్శాసనులఁ గృహంబుల యందుఁగాని నతనికేమి కావలయునో నవియెల్ల నీయవలయు" నని పలికెను.

వసం.—అప్పుడు విదురుండేమనెను?

ఉలూ.—అందులకు విదురుండు "పాండవులకై దూఁతిచ్చుటకు సమ్మతింపని నీవు హరికివియన్నియు నిచ్చినచో నేమిప్రయోజనము,

తే॥ గీ॥ నీదుచిత్తము గనుఁగొంటి ♦ నిజముదెలిసె
కృష్ణునకులంచము నొసంగి ♦ ప్రీతుఁజేయ
బేలవై తలపోసి నా ♦ వేలచెపుమ
యతనిమాహాత్మ్య మెఱుగంగ ♦ నలవియగునె॥

అతండు మనకడకేమి కార్యముమీఁదవచ్చుచుండెనో, యది యాచరించుటయే యాతనికిఁ బ్రియమైన కార్యము. అని ప్రత్యుత్తరం బిచ్చెను.

వసం—తరువాత.

ఉలూ—అప్పుడా సభయందున్న భీష్ముండు ధృతరాష్ట్రుని విలోకించి 'మీరిచ్చినను నీయకున్నను హరి వేరుగాఁ దలంపడు. ఆకృష్ణుని కార్యము మాత్రము మీఱుతప్పక నెఱవేర్చు' డనిపలికెను. అంతట దుర్యోధనుండు భీష్మునుంగని 'పితామహా! శ్రీకృష్ణుండు వారిపక్షంబుననుండెను గదా యని తలంచి పాండవేయులు కడుగర్వించి యున్నారు. ఇప్పుడా జనార్దనుని మనము బంధించితిమేని పాండవులు కోఱలుపెఱికిన త్రాచులవలె మనకువశులై యుందు' రని పలికెను.

వసం—ఈపలుకులకు ధృతరాష్ట్రుండు సమ్మతించి యూరకొనెనా యేమి?

ఉలూ—ఈపలుకు దుర్యోధనుని నోటనుండి వెలువడఁగానే ధృతరాష్ట్రుండు కోపోద్రేకహృదయుండై కొడుకునుంగాంచి, 'యిట్లుపల్కుటకు నీకునోరెట్లాడెను. భగవత్స్వరూపుండగు కృష్ణుని రాకమనకేమియపాయము. చాలు. చాలు. ఇంక నూరకొను' మని కోపించెను.

వసం—దుర్యోధనుఁడు కృష్ణుని మహిమ నెఱుంగ శక్తిఁగలవాఁడా? తరువాత.

ఉలూ—తరువాత, నేమున్నది. నిన్నటిదినంబునఁ గృష్ణుఁ డేతెంచి, ధృతరాష్ట్రునిగాంచవచ్చి యతనిచేఁ బూజలనంది, యుంచుకసంభాషించెను. పిదప దుర్యోధనుండతనినిఁ దనయింట విందుఁగుడువమని ప్రార్థించెను. కాని యమ్మహాత్ముఁడు దానికిసమ్మతింపలేదు.

వసం—అందులకుఁ గారణమేమి?

ఉలూ—దానికిఁ గారణంబడుగఁగా నందనందనుండు కురురాజునకిట్లు

చెప్పెను. పగవారియింటఁ గుడుచునప్పు డమృతంబైనను నను మానంబుగలిగించుచుండును. పాండవులు నాకాప్తులు. వా రుమీకు శత్రువులు ఆకారణంబున నేనుమీకుశత్రుండను. నేనువచ్చినపని నెఱవేరె నేని మీయింట విందుగుడిచినను బా గుండును. నీకోరికకుఁ బ్రస్తుతము సమ్మతింపను. విదురునియ న్నము భోక్తవ్యమని తలంచితినని పలికి భీష్మాదులు వెంట రా, విదురునింటనున్న పాండవజననియగు కుంతీదేవినిఁ జూడ నేగెను. ఇఁక నన్నాపకుము.

వసుం——నేనును సభయం దేవిశేషంబులు పుట్టునో చూచెదను రమ్ము.

(ఇరువురు నిర్గమించుచున్నారు)

(ఇదివిష్కంభము.)

(శ్రీకృష్ణుఁడు–విదురుడు – ప్రవేశించుచున్నారు)

విదుర——కృష్ణా! దుర్యోధనుఁడు సంధికిచ్చగించునని యే తలంచి వచ్చి తివా! అనుయోధనుండతని పక్షమున సమరసన్నాహులై వ చ్చిన రాజులంగని పొంగుచున్నాఁడు. కర్ణుండొక్కరుఁడే తన కు రణంబున జయంబు గూర్చునని సంతసింపుచున్నాఁడు. పాండునందనుల కర్ధరాజ్యంబు నొసంగననియు, నంతయుదా నే పాలింతుననియు నమ్మి యున్నాఁడు. రాజసూయంబునకు దిగ్విజయార్థమై వెడలినప్పుడు పాండవులచేభంగపడిన రాజు లెల్లరును కౌరవులకు సహాయంబు సేయవచ్చి పాండవుల జం పుదుము. లేక జత్తుమని పలుకుచున్నారు. ఇట్టియెడసంధి పొసగదు. పాండవులపైనుండు ప్రేమచేతఁ జెప్పుచున్నాను దేవా ! వారుదుష్టాత్ములు నిన్నువారేమి సిలుగులఁ బెట్టెద రోయని భీతిజనించుచున్నది. కావున నీవంగేగవలదు,

కృష్ణ—నీతికోవిదా ! విదురా ! గురుజనులుచెప్ప తెలియంగుననాకు నీతిఁగఱపినందుల కెంతయును సంతసించుచున్నాను. సుయోధనుండుకొఱగానివాఁడని యెఱుంగుదు, సంధిపొసంగదనియు నెఱుంగుదు. నేనిప్పుడిట్లు రాయభారినై రాకుంటినేని దాయాదులు తమలోఁ దాము పోరాడుచుండఁజూచి యూరకుండెనని లోకులు నన్నునిందింతురు. ఆకారణంబున సంధిఁగావింపఁ బ్రయత్నించెద. వారుసమ్మతించిరేని సర్వజనసమ్మతమే. అట్లంగీకరింపరేని రణమేప్రధానము. నన్నువారు సభయందేమి చేయుదురోయని భీతిఁజెందకుము. నేనలిగితినేని కౌరవులే కాదు పురహరుండైనను నిల్వలేఁడు. రమ్ము. ధృతరాష్ట్రుదర్శించి ధర్మజుని సందేశంబును నాయభిప్రాయంబును జెప్పవలయును. అదుగో ధృతరాష్ట్రుండు, భీష్మాది వీరపరివేష్టితుండై కొలువుదీర్చియున్నాఁడు.

(తెరలేచును)

ధృతరాష్ట్రుఁడు. దుర్యోధనుఁడు. భీష్మద్రోణులు. నారదకణ్వులు. ప్ర॥

భీష్మ—కుమారా! సుయోధనా! పాండవకార్యార్థియైవచ్చిన వాసుదేవుండెట్లు చెప్పునోయట్లు ప్రవర్తించుట నీకుశ్రేయస్కరము.

ధృత—అబ్బాయీ ! పెద్దలగు భీష్మద్రోణులు చెప్పినట్లుచేయుము.

(శ్రీకృష్ణుఁడు విదురునితోఁ బ్రవేశించుచున్నాఁడు)

(ధృతరాష్ట్రుఁడు సపరివారంబుగ నెదురేగితోడ్కొనివచ్చి పీఠంబున నాసీనుం జేయుచున్నాడు.

ధృత—కృష్ణా! నిన్ననీవు పాండవుల క్షేమంబు దెలిపినను మరియొక్కసారివినుటకు గుతూహలంబు బొడమినది.

ఉ॥ సేమమె శాంతమూర్తియున ♦ శేవగుణండగు ధర్మరాజు, సు।

ద్దామపరాక్రమశ్రీముఁడు • దారుఁడు క్రీడియు సేమమే కదా।
భీముఁడు సేమమా ఘనులు • వీరులు మాద్రిసుతుల్ సుఖంబె శ్రీ।
ధామ వచింపుమీ యెనము • దంబె పతివ్రత పాండుపత్నియున్॥

శ్రీకృ.——మహీపాలా ! భగవత్కటాక్షంబునను నీయాశీర్వచన ప్రభావంబునను, వారందరును సేమంబుగనే యుండిరి. వారిపంపున నేనునీకడకు రాయభారినై యేతెంచితి. నేనునీకుఁ జెప్పవలసినదేదియు లేదు. మీవలన బాండవులుపడిన పాట్లన్నియు నీకుఁ దెలిసియే యున్నవి. క్షీరనీరన్యాయంబుగ వాగును మీరునుఁ గలిసియుండు తెఱంగు విచారింపుము భరతకులీనులు నిరంతరసత్యవ్రతాచారపారీణులనియు, ధర్మైకసంవేదులనియు, పేరుఁ జెందియుండిరి. అట్టిదానికిప్పుడు నీవు భంగము సేయుట పాడిగాదు. యశోధురంధరుండవగు నీవిట్టియన్యాయంబునకు దొరకొనుట మంచిది కాదు. ఇరుతెగలవారికి సంభవించు కీడుమేలులు నీయందే నిలిచి యుండును. కౌరవులును పాండవులును గలిసియుండిరేని యందరును సంతసించుటయే గాక, కులంబు వృద్ధియగును. నీవు నిజముగాఁ దలంచుకొంటివేని నీచేతగాని కార్యంబెద్దియు లేదు. సంగరంబాచరించుటవలనఁ బ్రయోజనము లేదు. కయ్యంబాచరించి యిరువాగులవారియందును మరణంబునందుటకంటె సంధిఁ జేసికొని సుఖించుటయే శ్రేయస్కరంబగును కదా. మహీతలంబుననున్న భూపాలురెల్ల నిరంతరంబు గొలువ చతుస్సముద్ర ముద్రిత మహీచక్రంబు నేలుట యొప్పుగాదె. ఇక్కార్యంబునందు నీవు యుపేక్షాపరుండవైంటివేని నీకు దురితంబు సంభవించు. కౌరవపాండవులయందెవ్వరికెగ్గు గల్గినను నీకు దుఃఖంబు కలుగక మానదు.

తే॥ గీ॥ పాండవుల్ తండ్రిబాయంగ • భవ్యమతిని
నెత్తి పెంచితి వెంతయు • నింపుమీర
నిట్టులిప్పుడు శేయుట • యేటిగుణము
*కరుణఁ జేపట్టి రక్షింపు • క్ష్మాతలేంద్ర ॥

ధృత—(సుయోధనుని వీక్షించి) కుమారా! సుయోధనా!

ఉ॥ ఎన్నఁడు రానివాఁడు యిట • డింపుగ నేఁడిటువచ్చినాఁడు, వి
ద్వన్నుతకీర్తివర్యుఁడు సు • భావుఁడు యాదవవంశమూర్తి సం
పన్నుఁడు మౌనివందితుఁడు • పావనమయ్యెను వంశమెల్ల నీ
వెన్నఁగ నీతఁ డేమివచి • యించునొ యట్టులయాచరింపుమా ॥

పాండవులతో సంధిఁ జేసికొనిమనుటయే శ్రేయస్కరంబు. ఇదినాయూహయే గాక పెద్దలందరు నిట్లే వాక్రుచ్చుచున్నారు. ఇదియట్లుండ సాక్షాద్భగవంతుండగు దేవకీనందనుండు పాండవకార్యార్థియై మనకడకే తెంచినాఁడు. అతం డెట్లు చెప్పిన నట్లు సేయుము.

దుర్యో—తండ్రీ? నిండుసభయందు నాత్మస్తవము చేసికొనవలసివచ్చినందు కెంతయుఁ జింతించుచున్నాను. పాండవులకు సహాయంబాచరింపఁ దలంచి వచ్చిన ద్రుపదనృపాలుఁడును, మత్స్యదేశాధీశుఁడును, తక్కుంగలరాజబృందంబును రణంబున నాబారిఁబడి తప్పించికొనిపోఁగలరే. పితామహద్రోణకృపాశ్వత్థామల శస్త్రాస్త్రనైపుణ్యతం గూర్చి యెవ్వరుచెప్పఁగలరు. వారునిజమైనఁ బలపరాక్రమసంపన్నులే యైనచోఁ బదుమూఁడేఁడులు కడునిడుమలు గుడువనేల? నన్నుఁ గూర్చి నీవేమియు సందియంబందకుము. గాంగేయాదులు నన్నుఁ గొనియాడునట్లు రణంబున దర్పంబేర్చి క్రీడించి వైరులఁ జెండాడెద.

శ్రీకృ—(తనలో) ఈతండు సంధికిచ్చగింపఁడని నేనుముందే యనుకొంటిని. కానిమ్ము. (ప్రకాశముగా) ధృతరాష్ట్ర మహీపాలా! పాండుకుమారులందఱును నీపదాంబుజంబులకు భక్తితోఁ బ్రణమిల్లి మీతోనిట్లు చెప్పుమనిరి. "తండ్రీ! తండ్రిపోయిననాటనుండియు, మమ్మునీకన్నబిడ్డలకంటె నెక్కుడుప్రేమతోఁ బెంచితివి. శకునిప్రోత్సాహంబున భవత్సూనుండు మమ్ముమాయాద్యూతంబున నోడించి పండ్రెండు వత్సరంబులు వనవాసంబును నొక్కయేఁ డజ్ఞాతవాసంబును జేయఁజేసెను. మీయానతిశిరంబునఁ దాల్చి యది సలిపితిమి. ఇఁక మాయర్ధరాజ్యంబు మాకొసంగి మమ్మురక్షింపుము.

భీష్ముఁడు—పాండవులు పలికిన పలుకులాలించితివిక దా.

శ్రీకృ—కౌరవ రాజేంద్రా? వే యేటికి. వారిపాలువారికొసంగి మీపాలు మీరుఁ గైకొనుఁడు. మీరెన్నియిడుములఁ బెట్టినను వాటినెల్ల సైరించియుండిన యుధిష్ఠిరుని సత్ప్రవర్తనయు, ధర్మనిష్ఠయు నీవెఱింగియేయుంటివి. అయినను వినుము.

చ॥ సకలమహీశులన్ గెలచి • సంపదలన్ గొనినీకునిచ్చుచున్
బ్రకటిత బాహువీర్యమున • భూమితలమేలఁగ నేయనుండఁగా
వికలమనస్కులై చనవి • వేకులు నీసుతులెన్ని బాములో
చకితమృగాక్షినిన్ ద్రుపద • సత్సుతఁ బెట్టుటెఱుంగనైతిక॥

అట్టి దుష్కార్యము సేయుచుండ నీవేమియుననఁ జాలవైతివి. వృకోదరార్జునులు కన్నుల నీరుగార్చుచు నన్నగారిశాంతస్వాంతమునకు భీతిల్లి యూరకుండిరి. ధర్మజుండు సత్యంబునుబూనివనంబులకేగెను. ఆతనితోఁ దులఁదూఁగెడి ధర్మశాలి భూతలంబున నెందును లేఁడు. ఇరుపక్షంబులవారును, సుఖంబుగ నుండిన చాలు

నని యింతవరకుఁ జెప్పితి నీనందనులఁ దురాగతంబుమానిపి
వారింపోకి తెమ్ము.

ఉ॥ వారుమహానుభావులుభ ♦ వచ్చరణంబులసేవఁ జేయ ను
న్నారిఁక నిందుకీవునుమ ♦ నంబున సమ్మతిఁ జూపకున్నచోఁ
బోరికి సిద్ధమౌదు రిపు ♦ ప్రకరంబును గూల్తురిందునీ
కారయ నిష్టమేదొయది ♦ యాత్మనెఱింగివచింపుభూవరా॥

కణ్వ—(దుర్యోధనుని విలోకించి) కుమారా? మీక్షేమంబులుఁగోరి యింత దూరమేతెంచిన శ్రీకృష్ణుని వచనంబులకుఁ జెవియొగ్గి విని యాతనిసమ్మతిప్రకారంబు ప్రవర్తింపుము. ఇమ్మహాత్ముఁ డిచ్చటికేతెంచుటం జేసి మీరందరును పావనులైరి. ఈతని మహాత్మ్యంబు నీవు తెలియఁ జాలవు. మీతండ్రిచెప్పువాక్యంబుల నటుంచి, నిరంతరము దపోనియతినుండు మునులమగు మావచనంబులనైన యాలింపుము.

దుర్యో—మునులారా? నాయందుఁ గరుణించి మీరూరకొనుఁడు విధాత నానొసట నెట్లు వ్రాసెనో యట్లు జరుఁగును.

కణ్వ—ఓరీ! మహాపాతకవర్తి? దుష్టనగ్రామణీ? మునీంద్రులమగు మావచనంబుల నవకుఁ గొనవుగా. కానిమ్ము. అనుభవించెదవుఁగాక.

ధృత—(తనలో) అయ్యో? మునీంద్రులు కోపించుచున్నారు. ఏమిచేయుదును. (ప్రకాశముగా)

తే॥ గీ॥ అనఘులారమీచెప్పుకా ♦ ర్యంబుసేయ
చేతగాకుండె నింకేమి ♦ సేయువాఁడ
మందమతియాచు నొప్పనా ♦ నందనుండు
వినకయుండెను నాపల్కు ♦ బేలయగుచు॥

(కృష్ణునివిలోకించి) జనార్దనా! ఇహపరంబులయందు సౌఖ్యంబు బొందు తెఱంగు నీవు చెప్పితివి. నీవాక్యప్రకారము సేయఁజాలనందుకుఁ జింతించుచున్నాను. నందనుండు మందబుద్ధియైయున్నాఁడు. కృష్ణా! నీవైనను నాతనికిఁ బుద్ధిచెప్పుము.

కర్ణు—(సుయోధనునితో రహస్యంబుగ) రారాజా! కృష్ణునివలలోఁబడదవేమో సుమీ.

శ్రీకృష్ణుఁడు—(దుర్యోధనునితో) దుర్యోధనా? సహజన్ములుగలసియుండుమని చెప్పిన నీతండ్రి వాక్యంబులును, తాపసులపలుకులును, భీష్మద్రోణుల వచనంబులును నీకుఁ గఠోరంబులై తోఁచెను.

తే॥ గీ॥ ధర్మమార్గాను వర్తనుల్ ♦ ధరణిబాండు।
రాజనందనుల్ మార్తాండ ♦ తేజవారిఁ।
గలసిమెలసి సుఖంచుట ♦ కార్యమంచు।
జెప్పుచున్నారు మీవార ♦ లొప్పుగాను॥

శకునికర్ణ దుశ్శాసనుల మాంత్రితంబు కార్యతంత్రముకాదు. జనవల్లభులెల్ల మిమ్ముఁగొల్వ మీరును వారును గలిసియుండుటయే సర్వజనసమ్మతంబు పోరునందే కృతనిశ్చయుండవై యుంటివేని పాండవులఁగెల్వసురాసురులకు దరంబుగాదు. నీపక్షంబవలంబించివచ్చిన రాజులెల్లరును నొకయెత్తు. భీముండొకయెత్తు నని తలపోయుము. మీబలంబునెల్లనొక్క ధనంజయుండే దునుమాడఁగలఁడు. ఇదంతయునేల? మొన్నవిరటుని గోగణంబు మీరుపట్టినప్పుడు సవ్యసాచియొక్కఁడే మీబలంబుల నురుమాడి గోవులమరలించుకొని పోవలేదా గంధర్వులు నిన్నుఁబట్టిన

ప్పుడు ధనంజయుఁడు కాఁడా నిన్ను విడిపించి తెచ్చినది. కావున కయ్యంబే ప్రధానమని తలంచి కులనాశనంబునకుఁ గడంగుడు.

తే॥ గీ॥ అవనిభారంబు ధృతరాష్ట్రు ♦ నందు వెలుఁగ।
నీవు యువరాజవగుచును ♦ నెగడుచుండ।
పాండవుల్ నీదుతండ్రిని ♦ భక్తిఁ గొలువ।
క్ష్మాతలంబేలు టే జన ♦ సమ్మతంబు॥

దుర్యో—(తలవంచి యూరకొనును)

శ్రీకృ—నిరుత్తరం బంగీకారసూచకంబా!

భీష్ము—(సుయోధనునితో) సుయోధనా! నీజనకుండును గృష్ణుండును సెప్పినయట్లు సేయుము. బుధజనవత్సలుండగు యీయశో దాకిశోరుఁడు మనవంశంబు పావనము సేయుటకే తెంచినాఁడు. ధృతరాష్ట్రుండు జీవించియుండఁగాఁ గులనాశంబునకును, బంధునాశనంబుకును రాజ్యనాశంబునకును గడంగుట పాడిగాదు. కృష్ణార్జునులతో వివాదంబు మీకే కాక లోకంబులో నెవ్వరికిని దరంబుగాదు.

తే॥ గీ॥ నీదు బాగును వాంఛించి ♦ వాదునడుప।
హితము సెప్పుచునుంటి మ ♦ హీతలేశ।
పితృపితామహులముగాన ♦ వేడ్క మీర।
పరిచరింపుము మాయాభి ♦ ప్రాయసరణి॥

ద్రోణా—వెన్నుండును, మీపితామహుండు చెప్పిన యట్లు చేసి. వంశోద్ధరణ మాచరింపుము. మా కన్నులు జల్లగా జూచుచుందుము. ఇంతకంటె విందుసభలో నేమియు విన్నవఁజాలను. కృష్ణసారథ్యంబున ధనంజయుండు గాండీవంబు ధరించిపోరితంబున కాయితంబై రాక మును పేసంధి జేసికొనుము. స

మరం బాచరింపఁ దలంచివచ్చిన రాజుల నెల్లమరల వారి వారి పురంబులకుఁ బంపివేయుము. పురజనులందరును సంతసించెదరు.

దుర్యో—(కృష్ణునవలోకించి) కృష్ణా ! యదువంశతిలకా ! పాండవకార్యార్థివై మిగుల శ్రమపడియింత దూరంబరుదెంచి నందుల కెంతయు సంతసంబందితి. కాని నీవాక్యానుసారంబుగఁ బ్రవర్తింపఁ జాలనని చెప్పుటకెంతయు సంతసంబందితి. గురుండగు ద్రోణాచార్యుండును, పితామహుండును నన్ను నిరంతరంబు దూషించుచుందురు. అట్లే నీవును నన్ను నిందింపుచుంటివి. వనితను పరాభవించితిమనియు, నడవులకుఁ బంపితిమనియు, పాండవులే మమ్ముదంపుచుందురు. నావలన నొక్కింతయుఁ దప్పులేదు. మా రేశకునితో జూదమాడఁగడంగి, యోడిపోయెను. దానికన్యా రేమి సేయుదురు. ఇదియట్లుండుము. మత్స్య పాంచాలాది రాజులంగూర్చికొని మాపైకెత్తివచ్చుటకు సంసిద్ధుడైయున్నాఁడు. ఉక్కుచెడి నరేశ్వరునికై నను మొక్కము. బాల్యంబుననుండగా నేమిజరిగెనో జరిగినది. అదంతయునిపుడేల. గురుఁడును పితామహుండును నాబలవిక్రమమెఱుంగ నేరక నేల పంచియిత్తుమని పలికినను నేనందుకు సమ్మతింపను. వేయేల ?

తే॥ గీ॥ వినుము సూదిమోపినయంత • పృథ్వియైన ।
నిచ్చుటకు సమ్మతింప వే • యేలపల్క ।
కలనయందున మమ్మోర్చి • కలితవిజయ
లక్ష్మిఁ గాంచగా జెప్పుమా • హ్లాదమెసఁగ

దేవా ? నాయందుఁగరుణించి నీవింక మిన్నకుండుము.

శ్రీకృ—ఆ ! ఏమంటివి ! సూదిమోపిన యంతనేలనైన నొసంగవా !
కానిమ్మట్లయినచో రణంబునకు సంసిద్ధుండవై యుండుము.
నీవలన నొక్కింతయుఁ దప్పులేదని పలుకుచుంటివా ! చూడు
ము. నీవు బాల్యంబునుండియు వారికెగ్గులు సలుపుచునే యుం
టివి. పాములం గఱపించితివి. హ్రదంబునఁ ద్రోయించితివి.
లక్కయిల్లు గాల్పించితివి. ఇట్లనేక విధములవారిం జంపఁదలం
చినను చావక, ధర్మరక్షణచే నెగడుచు సిరినొందియున్న
వారింజూడలేక, మాయాద్యూతంబు గల్పించి యందురా
జ్యంబెల్ల గ్రహించితివి. నిండుసభయందు ద్రౌపదివలువలొ
లిపించితివి. అట్టిసమయంబున నీవునుఁ గర్ణుండును నాడినమాట
లు నిండుసభయందుఁ దలంపవలసినవి కావు. ఇంతవరకుఁ జెప్పి
తినని మనంబునఁ గినియకుము. నీవు శాంతిఁజెంది పాండవులవ
త్తుగలిసి యుందువేమో యని వక్కాణించితి. కానినాపలుకు
లు నీకు ములుకులై తోఁచెను.

దుశ్శా—దుర్యోధనునిడాసి రహస్యముగాఁ జెవిలోఁ జెప్పగా దుర్యోధనశ
కుని కర్ణదుశ్శాసనులు. సభనువిడిచిపోవుచున్నారు.

భీష్మ—ధృతరాష్ట్రా ! ఏమిది ! ధరణీశుండవని మదాంధుఁడై పూ
జ్యులతో నిండియున్న కొలువును వీడి, నీకుమారుండేగెను. అ
తనివెంట శకుని దుశ్శాసన కర్ణులుగూడ నేగిరి. (కృష్ణునితో)
జనార్దనా ? ఈకురుకుమార శతంబునకుఁ గాలంబు బక్వమై
నది, అట్టియెడ నెవరి నుడువులును రుచింపవు.

కృష్ణ—ఈదుర్యోధనుండెంత గర్వియయ్యెను. సంధికార్యములాతని కిరు
చింపలేదు మహీపాలా ! ఈతండు వంశనాశనుండుగాని వం
శోద్ధారకుఁడుకాడు. అట్టిదుర్మతుండగు పుత్త్రునివధించినను పా

పము లేదని ధర్మ శాస్త్రంబులే చెప్పుచున్నవి. నీవట్లాచరించితివేని యీదుష్టాత్మునితో సమస్తమును బోవును. కులంబునిలచును. యశంబు హెచ్చును.

శా॥ కంసుండిట్టులె తండ్రిచిత్తమెలమిన్ ♦ గారింపుచున్ ధర్మవి ।
ధ్వంసంబున్ గడుజేయ నాకువచియింపన్ ♦ దర్పమున్ బేర్చిదు ।
ర్మాంసంబున్ వడిగోయుచైద్యునిగతిన్ ♦ భంజించుచున్ యన్వయో ।
త్తంసంబేర్పడ జేసితిన్ జనులుశాం ♦ తస్వాంతులౌనట్లుగన్ ॥

అట్లుచేసినచో నెల్లయాపదలును తీరును.

ధృత—(తనలో) హరి హరీ ! ఎంతమాట వినవలసివచ్చెను. (ప్రకాశముగా) విదురా ! నీవుపోయి యీ తెఱంగంతయు గాంధారికిం దెలిపి, సుయోధనునకు బుద్ధిగఱపుమని చెప్పిరమ్ము.

విదు—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించుచున్నాడు)

(తెరలో)

హేకృష్ణా ! లీలామానుషవిగ్రహా ? కౌరవులునిన్ను బంధింపఁ దలంచుచున్నారు.

శ్రీకృ—(తనలో) ఇవి సాత్యకి పలుకులు. దుర్యోధనాదులు నన్నుబంధింపఁదలంచుచుండిరి కానఁ జాగరూకుండవై యుండుమని హెచ్చరించుచున్నాఁడు. కానిమ్ము. ఈదురాత్ములకుఁ దగినబుద్ధిఁ జెప్పెద.

భీష్మ-ద్రోణు—ఎంతదురాగత మెంతదురాగతము.

విదు—(అదరిపడి లేచి)

తే॥ గీ॥ నీమతుల్ దురాగతమున ♦ నీరజాక్షు
బట్టనెంచుచున్నారట ♦ మర్త్యుడంచు

నొంచియుందురు కాఁబోలు • నింకఁగృష్ణు
కోపవహ్నియందు వ్రగ్గి • కూలిపోరె॥

వారికిఁ జేటుకాలంబాసన్నంబైనది. అందుచేతనే యిట్టిదుష్కార్యము సేయుట కొడిగట్టిరి.

ధృత—(తొందరతో) విదురా? విదురా? నీవుసత్వరంబుగఁ బోయి దుర్యోధనాదుల నిటకుఁ దోడ్కొనిరమ్ము.

విదు—(నిష్క్రమించుచున్నాఁడు.)

శ్రీకృ—కౌరవేశ్వరా? నేనుపలికినపలుకులపై రోషమువహించి నీసుతులిట్టి దుర్మార్గమును జేయఁదలంచిరి. కానిమ్ము. ఇందుకు డెందంబున నింతయుభయంబందను. దుర్జయులైనవారి ద్వేషంబుఁ జక్కపెట్టింపపోయివచ్చెదను. ఇందులకాజ్ఞనిమ్ము.

ధృత—(తనలో) ఈదురాత్ములగు సుయోధనాదులు వాసుదేవునకాగ్రహము దెప్పించిరే.

విదు—(సుయోధనాదులతోఁ బ్రవేశించి) రాజేంద్రా! భవదాజ్ఞానువర్తినై సుయోధనాదులఁ దోడికొనివచ్చితి.

ధృత—(కుమారుల దిలకించి) ఓరీ! దుర్మతులారా? దనుజారిం బట్ట యత్నంబుసేయుచుండిరా? మీకువినాశకాలమాసన్నంబైనదిఁ

శ్రీకృ—కౌరవనాథా! దుర్యోధనా! ఎంతకార్యంబుజేయఁదలంచిరి. నన్నుం బట్టుటకు మీరుశక్తులగుదురనియే తలంచితిరా. అయినను మీబలపరాక్రమంబుల జూచెదను. శక్తులగుదురేని బంధింపుఁడు.

(అని విశ్వరూపము ధరించుచున్నాఁడు.)

{దుర్యోధనాదులు మూర్ఛిల్లుచున్నారు.}

భీష్మ—(చేతులు మోడ్చి)

మ॥ హరినారాయణరుక్మిణీధవవిభో • శ్రాత్యద్భుతాశ్చర్యభా।
స్మరకోటి ప్రవిశాల సన్మకుటరా • కాచంద్రబింబాననా।
సురపాదార్చితపాదపద్మయుగళా • శుద్ధాత్మ త్రైలోక్యసుం।
దరపీతాంబర; భక్తపాల; గుణసాం • ద్రా దేవకీనందనా॥

శా॥ పూర్ణజ్ఞానసుఖైకమూర్తివి జగ • త్పూర్ణప్రతాపుండవున్।
పూర్ణైశ్వర్యగుణప్రభావబలసం • పూర్ణుండవుం భూరివి।
స్తీర్ణానంత విలాసభాసివనిన్ • జిత్తంబునం దేవతల్।
వర్ణింపంగను శక్తిగానరట దే • వా దేవకీనందనా॥

ధృత—విదురా! ఏమిటీ జగత్ప్రళయ సంక్షోభము.

విదురు—భగవానుండగు శ్రీకృష్ణుండు విశ్వరూపంబుధరించుచున్నాడు.

ధృత—విదురా! ఆమహాత్మునిదగ్గరకు నన్నుదీసికొనిపొమ్ము.

(విదురుఁడట్లు సేయుచున్నాఁడు)

ధృత—(ముకుళితకరకమలుండై)

శా॥ దేవా! కన్నులు లేనివాఁడనినున • ర్థిన్ వేడుచున్నాఁడ; స।
ద్భావంబందుగృపన్ వహింపు మెలమిన్ • మన్నింపవే దీనునిన్।
వేవేగంబ భవత్స్వరూపముగనన్ • దృష్టిన్ బ్రసాదింపవే।
రావే భక్తపరాయణాత్మక! జగ • ద్రక్షా యశోదాసుతా॥

శ్రీకృ—ధృతరాష్ట్రా! దృష్టిఁ బ్రసాదించితిని. చూడుము.

ధృత—(కన్నులుఁ దెరచిచూచి) పురాణపురుషా? భక్తత్రాణపరాయణా? కృష్ణా? ఘోరారణ్యంబులయందు వసింపుచు ననేకవేల వత్సరంబులు తపంబాచరించిన మునీంద్రులే భవద్దివ్యరూపంబుఁ గాంచలేకుందురు. అట్టియెడ నిన్నువీక్షించఁగలిగిన నాపుణ్యంబు వర్ణింపఁ దరంబగునా. తండ్రీ? నిన్నుఁ జూచినయీ కన్నులతో నీపాపలోకంబును జూడఁ జాలను. నాదృష్టి నుప

సంహరించి లోకంబులకు భయంబుఁ గొలుపుచున్న నీతేజంబు
పహరింపుము.

శ్రీకృ—(అట్లు సేయుచున్నాఁడు)

(దుర్యోధనాదులు మూర్ఛనుండి లేచుచున్నారు)

శ్రీకృ—కౌరవేశ్వరా? వచ్చినకార్యంబైనది. సంధికి సమ్మతింపరని తె
లిసినది కదా. ఇందు కెవ్వ రేమి సేయఁగలరు. భావిగతి యెట్లున్న
దో యక్లోకాఁగలదు. ఇంక నాకనుజ్ఞ నిమ్ము. పోయివచ్చెదను.

ధృత—జనార్దనా? పోయివచ్చెదవా? సంధిపొసఁగునేమోయని త
లంచితిని. నాకర్మగతి యీరీతినుండఁగా నెట్లుపొసఁగును. తం
డ్రీ? దయయుంచుము.

శ్రీకృ—నేను దయయుంచి చేయఁగలదేమి.
భీష్మద్రోణశల్యకృపాశ్వత్థామకర్ణాదిమహావీరులు మీపక్షంబున
నుండిరి. సమరముమాత్రముతప్పలేదు. వీరందరును సామాన్యు
లా? ఎంతమందిని సంగరంబున వధించెదరో?

ధృత—వీరందరును నేమిచేయఁగలరు?

తే॥ గీ॥ సమరముఖమందు మిగులశ • స్త్రములఁ బూని
నిల్వఁ గలరంతియేగాని • నీరజాక్ష
పార్థుఁడా తేరిపైఁ గాండి • వంబుఁ దాల్చి
యుండి; రథమునీవుగడుపు • చుండమిమ్ము
జెనకువాఁడేడి కౌరవ • సేనయందు॥

శ్రీకృ—మామా? నాకనుజ్ఞ నిమ్ము. నేపోయివచ్చెదను. కుంతీదేవిఁ
గూడ దర్శింపవలెను,

ధృత—విదురా? భీష్మాదులును మీరందరును: గలసి శౌరిఁ గొంత
దూరము పంపిరండు.

(అని చెప్పి సేవకునితో నిష్క్రమించుచున్నాఁడు)

(అందరును నడచుచున్నారు)

శ్రీకృ—దుర్యోధనా? ఇటుగమ్ము.

ఉ॥ సంధియొనర్చి రమ్మనుచు ♦ సమ్మతిఁ జెప్పఁగ కార్యముఁ భుజా
స్కంధమునందుఁ బెట్టికొని ♦ సత్వరగా యిటువచ్చితిఁ గృపా
సింధులు వారినిఁగలసి ♦ చెల్వుగనుండుమటంచుఁ జెప్ప సం
బంధము లేనివానిగతి ♦ బల్కితి వెంతటి బేలవ్రాకదా॥

తే॥ గీ॥ పూర్వవైరంబునుమఱచి ♦ పొమ్మనుదిని।
తెలియకనోనస్సపాటిని ♦ దలపనేల।
యిప్పుడైనవారిని జూచి ♦ మెప్పుబొందు।
రమ్యగుణసాంద్రకౌరవ ♦ రాజచంద్ర॥

తే॥ గీ॥ అలుకఁ బూనుటయెట్టిదో ♦ నాత్మనెఱుఁగ।
డాయుధిష్ఠిర భూపాలు ♦ డలిగెనేని।
సకలభువనజాలంబులు ♦ సమసిపోవు।
నాదువచనంబులాలింపు ♦ మేదినీశ

అర్జునుండు రథికుండై, నేనుసారథినై కురుసేనందును మహాఘనసమయంబున సంధిఁ జేసికొందునని నీవుపలికితివేని నీవచనంబుల నెవ్వరును నాలింపరు. ఇందుకేమందువు.

దుర్యో—కృష్ణా! పలువిధంబుల నన్నేల బాధఁబెట్టెదవు. ఒక్కటే మాటచెప్పితిని రణంబునందే కృతనిశ్చయుండనై యుంటి.

శ్రీకృ—అట్లయినచో నేనేమిచేయఁగలను నీయిష్టమే చెల్లించుకొనుము.

(ఇంచుకనడచి)

శ్రీకృ—ఇదిగో! కుంతీమందిరంబును ప్రవేశించుచున్నాము. ఇంక మీరందరును మీమీ గృహంబులకేగుఁడు.

(తెరలేయుచును, కుంతీదేవిగృహము)

భీష్మద్రోణసుయోధనాదులు—కృష్ణా ఇంక మా కనుజ్ఞనిమ్ము.

శ్రీకృ—రాధేయా! నీవొకసారిటురమ్ము.

కర్ణు—(కృష్ణునిం జేరి) దేవా! ఏమి సెలవు.

శ్రీకృ—అంగరాజా! నీతోఁ గొన్ని రహస్యంబులు చెప్పవలసియున్నవి. అవి చెప్పెదను. నాకోరికకు నీవంగీకరింపనిచో రహస్యంబులు మాత్రము బయలు పఱుపకుము.

కర్ణు—అట్లొప్పుకొనును చేయను. ఇందునుఁ గూర్చి నీవు సందియంబందకుము,

శ్రీకృ—అంగరాజా! నీవు సూర్యుని వరంబునఁ గుంతీదేవికిఁ జన్మించితివి, ఆమె నిన్ను విడిచివేయ నధిరథుండను సూతుండును, నతని భార్యయగు రాధయు నిన్నుఁ బెంచిరి. దానం జేసి రాధేయుండవై నెగడుచుంటివి. నిజముగా నీవు కౌంతేయుఁడవు. పాండవాగ్రజుండవు. నేనిక్కడకే తెంచుట ముఖ్యముగా నిన్నుఁ దోడ్కొనిపోవుటకే యని తలంపుము. ఇప్పుడు నీవు నా వెంటరమ్ము. చతుస్సముద్రముద్రిత మహీచక్రంబునకు నిన్నభిషిక్తుం జేసెద. ధర్మరాజాదులు నిన్ను సేవింపుచుందురు. ద్రౌపదియు నిన్నారస భర్తగ వరించును. సందియంబందకుము.

కర్ణు—కృష్ణా! ఈసంగతి నేనును మును వినియుంటిని. రహస్యముగనే దాచియుంచితిని.

—(LOYALITY TO THE CROWN)—

దేవా! సకల ధర్మవిదుండవును. వేదాంత వేద్యుండవును, సమస్తనీతికోవిదుండవును నగు నీకుఁ దెలియని పరమధర్మంబు లేమి గలవు. కుంతికి జనించితినన్న మాట నిజంబే. అందుకు సంది

యంబేమియులేదు. కుంతినన్నుఁ గన్నను బాల్యంబాదిగ రాధ చేఁ బెంపఁబడి సుయోధనుం జేరితి నీతఁడు నన్నుఁ దనతమ్ముని కంటె నెక్కుడు ప్రేమతోఁ జూచుచుండెను. నన్నుఁ జూచికొని యే పాండవులతో రణంబు సేయఁదలపెట్టి యున్నాఁడు. అట్టి సుయోధనుని వీడి నేనిప్పుడు పాండవులం గలిసితినేని జనులంద రును నన్ను రాజద్రోహియని పిలుతురు. ముకుందా? రాజే ప్ర జకుఁ దల్లియుఁ దండ్రియునై బరగుచుండు. తన్ను బాలించు రాజును మోసము సేయుట యెట్టి పాపాత్మునకైనను దగదు. రాజభక్తి గలిగి చరింపువాఁడుభయలోకంబుల యందునుఁ బూ జనీయుండగును. రాజభక్తిఁ గలిగి వర్తించు సత్పురుషుండేయు త్తముండనఁ జెల్లును. రాజులకు హాని తేఁదలంచువాని ముఖంబు జూచినం బంచ మహాపాతకంబులు సంభవించును. శౌర్యంబు ను సత్యంబును, సత్కార్య జ్ఞానమును, రాజభక్తియు గలిగిన వాడు కులహీనుండైనను బూజనీయుండగును. కృష్ణా! దేహం బుల స్థిరంబులు. సంపదచంచలంబు. ఇదినీకునుఁ దెలిసియే యున్నది. మాధవా! నీకునాయందుండు దయచేత సకలభూ మండలంబును నేకచ్ఛత్రంబుగఁ బాలింపఁ జేతునని పలికితివి. ఇట్టి తుచ్ఛభోగంబున కాశించి, రాజభక్తిని విడనాడుట శ్రేయ స్కరమగునా. సూతునకు దొరికి, యాతనిచేఁ బెంపఁబడి సూ తుండనని పిలిపించుకొనుచున్న నేనిప్పుడు రాజునైతినేని లోకు లునగరా. ఏయే ప్రమాణంబులు దుర్యోధనునితోఁ గావించి తినో, వాటినన్నిటిని మఱచి ప్రపంచాధిపత్యమునేని యంగీక రింపను ఈదేహము ప్రపంచంబున దేనికొఱకు భగవంతునిచే సృష్టింపఁ బడినదో యది నెఱవేర్చుటయే నాకావశ్యకమైన కా

ర్యము. ఇన్ని దినంబులునుండి సుశోధనుని యుప్పుపులుసు దినుచు జీవింపుచుఁ గాలంబు గడపుచున్న నాపవిత్రజీవము నకు మాలిన్యము గనపఱచుట సమంజసమైన కార్యముకాదు. ఇప్పుడు నేనిట్టి హేయభాజనమగు కార్య మనుష్ఠించితినేని నాధర్మవర్తనమునకుఁ, బురుషార్థమునకుఁ, గౌరవంబునకుఁ దైర్యసాహసంబులకు భంగముకలుగును. ఏమనుష్యుండుతన్నుదా జయించికొనునో, యెవ్వాఁడు దూరాన్వేషణతత్పరుండై పనిజేయునో, యేమహాపురుషుండు తన్నుఁ బాలించు మహాపురుషుని యందు భక్తివిశ్వాసములు కలిగిమెలంగునో, వానిని భాగ్యలక్ష్మివరించును. నందనందనా? ఒకరినిసంతోషింపఁజేయుటకుఁగాని, క్రోధపూర్వకముగాగాని, లేక స్వార్థమునపేక్షించికాని ధర్మమార్గంబుల కాలవాలంబగు రాజభక్తినివిడనాడుట నామతముకాదు. నారాజభక్తిని వెల్లడించుటకవకాశమిప్పుడు తటస్థించినది, అట్లు సేయకుంటినేని ప్రపంచమునన్నతినీచదృష్టితోఁ జూచును. నేనేగాక ప్రతిమానవుండును రాజకార్యంబు సేయుపట్ల మిగుల శ్రద్ధాభక్తులు బూనియుండవలెను. రాజభక్తినివిడనాడి పాపహేతువగు కార్యము జేసితినేని నాయాత్మతిరుగవిముక్తినొందుటకసాధ్యమగునంతటి ఘోరనరకంబునఁ బడఁగలదు. నాసత్ప్రవర్తనచే నిదివరకార్జించిన ప్రసిద్ధియు గీర్తియు, మన్నుఁగలసిపోవును. 'రాజభక్తియే సర్వసంపదలనొసంగును. అదియే సర్వాభీష్టఫలప్రదంబు. అదియే సమస్తపాపవిమోచనంబు. అదియే సజ్జనస్తవనీయము. అదియే సంతోషకారణము. వేయేల? రాజభక్తినిమించినది భూమండలంబునలేదు. వాసుదేవా? నామనంబట్టి యుధరోత్సాహోద్యోగంబునఁ బ్రవే

కపెట్టకుము. రాజద్రోహియని లోకులచేఁ బిలిపింప యత్నింపకుము. తుచ్ఛసుఖంబులయందుఁ జిత్తంబుఁ జొఱనీయకుము. అశాశ్వతమగు ప్రాపంచికసౌఖ్యవాంఛకులోనై నన్నునమ్మియున్న కౌరవేంద్రుని వీడివచ్చుటకు నామనంబు సమ్మతింపదు. ఘోరపాతకహేతుభూతంబగు నిట్టికార్యము లేమనుజుండును జేయఁదగదు. దేవా? ప్రతిమానవుండును రాజభక్తిఁ గలిగి చరింపవలెను. రాజ్యభోగంబుల కాసపడి రాజభక్తి నివిడనాఁడుటకన్న బైక్షుకవృత్తిని జరింపుటమంచిది. ఇంక పలుమాటలవచియింపనేల? దేహంబునఁ బ్రాణములున్నంతవఱకు రాజభక్తిని విడువను. రాజాజ్ఞానువర్తినై మెలంగుచుండెదను. రాజునకై ప్రాణంబులర్పించుమన్నను నర్పించెద. ముకుందా? నీపాదకమలంబులకు నమస్కరింపుచున్నాను, నీవాక్యానుసారంబు ప్రవర్తింపనందులకు క్షమింపవేఁడుకొనుచున్నాను. రాజభక్తి నారాజసేవయుఁ బ్రపంచంబునఁ బ్రతిమానవునకును నుదాహరణంబుగాఁ జేసెదను. ప్రతిమానవునకును రాజభక్తిం గూర్చి బోధింపుము. భగవంతా? పోయిరమ్ము. ధర్మమెచ్చోటనుండునో యచ్చటనే జయంబగును.

శ్రీకృ—కర్ణా? నీరాజభక్తికి సంతసించితి. నీకురాజుయందెంతభక్తివిశ్వాసముండునో, కనుంగొనుటకే యిట్లుగోరితిని. నీధర్మభావము, నీవీరత్వము, నీస్థిరబుద్ధి, నీపవిత్రత, నీసత్కార్యానుష్ఠానము, నీసత్యసంధత, నీశౌర్య ధైర్య స్థైర్యములు, నీరాజభక్తి నీసాహసప్రతాపములు లోకంబులో మనుజులకాదర్శనంబులుగాఁజేసి వెలయుదువుగాక, అంగరాజా? నీవుచెప్పినట్లు ప్రపంచంబున రాజభక్తికి మించినదేదియు లేదు. ప్రతిమానవుండును

రాజ్యము భక్తి విశ్వాసములుగలిగి యుండవలెను. ఇది యేవి రాష్ట్ర జనులకుం గాని యనుచరులకుగాని బోధింపుము. నేను ను రాజభక్తిం బూనియే కదా ధనంజయునతో యుద్ధంబున రథంబుగడుపుటకు సమ్మతించితిని. దుర్యోధనుండును రాజేకదా యతని దేశ సేమియు సేయ లేదేమని యడిగెదవేమో. వినుము. నేను మీకురురాజును. రణంబున నన్నుపాయము సేయుమందువా లేక నావంటి బలపరాక్రమవంతులగు పదియారువేలవీరులం బంపమందువా" యని యడుగ నతండు సైన్యంబునే బంపుమనియె. అందుచే నతనికోరికం దీర్చుటకు కృతవర్మను సైన్యయుక్తంబుగ సహాయంబొసంగి నారాజభక్తిని వెల్లడించితిని. ఆరాజభక్తియే కదా యుధిష్ఠిరప్రబోధితంబున నన్నిచ్చటకుం దోడితెచ్చినది. కర్ణా ? నీవింక నేగుము. నేనునుకుంతిందర్శించి పిదపం బాండవులసన్నిధికేగెదను.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

ఇది చతుర్థాంకము.

శ్రీ మ త్ప ర దే వ తా యై న మః

హ స్తి నా పు ర ము.

పం చ మాం క ము.

—:o:—

భీష్ముఁడు—(ప్రవేశించి) సమరయత్నంబు ప్రారంభించి యెనిమిది దివసంబులైనది. పాండవబలంబే వశించుచున్నదిగాని కౌరవులకేమి సంభవించుటలేదు. (ప్రక్కఁజూచి) నాశర ప్రయోగంబున తాళలేక పాండవ సైన్యంబు చీకాకుపడు చుండ, ధనంజయుండు నాయెదుట నిల్వఁజాలకుండుట వీక్షించి తాను పూనుకఁ జేసిన ప్రతిజ్ఞను మఱచి దేవకీనంద నుండు కరంబునఁ జక్రంబుధరియించు నన్నువధియింపనెంచి రథంబుపైనుండి నేలకులంఘించెను. (మరలఁ బరికించి) అదుగో! సవ్యసాచి యాతనిపాదాంబువులు గట్టిగాఁ బట్టుకొని వలదు వలదని కాఁబోలు పలుకుచున్నాఁడు. అదుగో నా కడకే వచ్చుచున్నారు.

(యథోక్తముగాఁ కృష్ణార్జునులు ప్రవేశించుచున్నారు)

అర్జు—

మ॥ అనఘా! కోపము సంహరింపుము సము । ద్యద్వ్యాఘ్రి ధైర్యంబులో,
రణము చేయుఁగ నీవునిల్పినను ధై । ర్యంబూని యిప్పట్లనిఁ॥

కెవకగాలిడి పేరుఁడవ్వేఁడు కృపా • సింధుండవై నాదు! ।
ర్తినిగోల్వవచ్చుకుమయ్య మ్రొక్కెదను న • త్రిభక్తి నంధిల్లఁగా ।

కృష్ణు—(అనాకర్ణితముగా ముందడుగు వేయుచు)

మ॥ రణమందుర్గ గురుగెల్చి యుంటినని హై •, ర్యంబేర్చి యుంతెదితో ।
మనమందుర్గ భయమావహించెదనిక క్షే • భత్సుండుమనగ దాక, తే ।
డని దర్పంబునఁ జేర్చి వచ్చితివో క • ర్యంబేమురుర్గ గెల్వఁగా ।
ఘనచక్రంబిది నీతలగాదునుము ని • క్కంబిప్డు గంగానుతా ।

సత్యవతీవివాహసమయంబున జనకుండిచ్చిన స్వేచ్ఛామరణవరంబుండెనని తలంచు చుంటివేమో, నీవరంబులు నాయెదుట నక్కరకురావు.

భీష్ము—(చేతులు జోడించికొని)

సీ॥ నేఁడుగా నా పాప • నిచయంబు బాసెను
మార్గంబుగంటిని • మాన్యచరిత
నేఁడుగా నా దేహ • మీఁదు లేనట్టికై
వల్యమందుట రమా • ప్రాణనాథ
నేఁడుగా రాముండు • నేర్పిన శరవిద్య
పావనత్వముగాంచె • భవ్యతేజ
నేఁడుగా సురనది • నిఖిలకల్మషహారి
యగుభాగ్యమందుట • చరితయనఘ
తే॥ గీ॥ రమ్మ దయసేయుమానంగ • రమ్మ వందు
చక్రమునకంఠమిప్పుడు • దరగఁ గూల్చి
మోక్షమీయుము కృపచేసి • మోక్షచరిత
మ్రొక్కెదను నీకు మఱియింత • మ్రొక్కు వాఁడ

యదుకుంజరా! కోపారంభసంరంభుండవై రథంబునుండి లం

ఘోరమృత్యుపీడితంబై భీతినొంది, రణరంగంబును వీడి పాఱిపోవను. ప్రాణంబులున్నంతవఱకును బోరి నా రాజభక్తిని వెల్లడించెదను. రాజభక్తిం గల మానవుండనగు నేను రాజకార్యంబునే ముఖ్యంబుగఁ జూచెదను గాని ప్రాణంబులం గాసింపను. కృష్ణా! సందియం బందకుము.

అర్జు—(కృష్ణుని నిలువరించి)

తే॥ గీ॥ గీతలను జెప్పియనికిసన్ ♦ గిలుకొఁగ
యిప్పుడీరీతి సేయుట ♦ దేటిఖ్యాతి
రాజు కొల్లనవ్వుదురుమా ♦ ర్తాండతేజ
సంహరింపుము కోపంబు ♦ సద్గుణాఢ్య॥

తే॥ గీ॥ కరమునందున నీవు చ ♦ క్రంబు దాల్చి
యిప్పుడక్రమంబును సేయ ♦ నెంచితేని
భస్మమైపోదె సకలప్ర ♦ పంచసమితి
విక్రమంబుమరల్పుము ♦ వేడువాఁడ॥

కృష్ణా! నా శౌర్యస్థైర్యంబులకు ధరాపాలురు నవ్వఁ జేసెదవా—ఇదినీకు బాడియా. నాకీర్తిని నిలుపఁదలంచినవాఁడవేని శాంతి వహింపుము. కురుసైన్యంబును దాకి భీష్ముని దర్పంబు దూలించెద.

(పటాక్షేపంబున సాత్యకి ప్రవేశించుచున్నాఁడు)

సాత్య—ఉ॥ వీరరసాంబుపూరమగు ♦ భీష్మమహోదధినిప్పుడీదఁగా
నేరక నెల్లసైన్యములు ♦ నిల్వక వెన్నిడిపాఱుచుండెనీ
తీరున సవ్యసాచియును ♦ జిన్ భయమందెనునింక నెల్లుధా
త్రీతమ కేఁగాగలుగు ♦ ధీయుతు ధర్మజు దేవకీసుతా॥

కృష్ణ—(వెనుకకుఁ దిరిగి చూచి) అనుజా!

మత్తకోకిల

పౌరుషంబున పీడియిట్టులు ♦ ఖండనంబును వీడుయీ
పాఱుబోతుల రమ్మటంచును ♦ బల్కు నేటికి నేవెదు

గ్రావోత్కౌద్ధ్యము బూనియిప్పుడు • వైరివీరులం జెండంగా
ఘోరచక్రము దాల్చినాడను • గుండగా నరిసేనలున్

ప్రళయకాలరుద్రుని భాతి మండిపడుచున్న యాభీష్మునితో పోరువారు వీరా! ఈపిరికిపందల మరల్చవేల. ధర్మసంరక్షణమాచరించుటకు నేనే రణంబు ప్రారంభించితి.

అర్జు—త్రిలోకభీకరుండవగు నీవిక్రమంబునకు సాటికలదా. దేవా ధర్మ సంరక్షణార్థమైయని నక్కాణించితివి. ఇది యధర్మమే కాని ధర్మము కాదు. ఏలయనిన చక్రంబు దాల్పనని ప్రతిజ్ఞ వహించి నేడిట్లు చేయవచ్చునా.

కృష్ణు—ధనంజయా! మాటిమాటికిని నన్నేల నిలువరించెదవు. ఈగాంగేయుండు మిగుల దర్పించి మీబలంబుల జెల్లాచెదరు సేయుచున్నాడు. బలంబులన్నియు వెన్నిడి పఱుంగిడుచున్నవి మనమట్లూరకుంటిమేని కౌరవేశ్వరునకు జయంబబ్బుట కేమిసందియము ఆతండట్లు పరాక్రమంబున విజృంభించుచుండ నీవేమియు సేయలేకపోతివి.

మ॥ కమగోజాలితినీదుశౌర్యమును సం•గ్రామప్రవీణత్వమున్
ఘనదోస్సారము శస్త్రసంపదయునున్ • బాహాబలాటోపమున్
వినుమీయొండెకపల్కనేల విజయా • వేవేగ మీవైరులీ
దినమేకాలునిప్రోలు జేరుదురు మం • దీ భూతచేతన్కులై॥

(ప్రక్కందిరిగి) ఓహో! పాండవచమూపతులారా! మీరు మీకుటీరంబులకేగుడు మీ శౌర్యము గర్వ్యంబు సేయ నక్కఱలేదు. సర్వలోక భయంకరుండగు దేవకీసూతియే సంగరభరంబు వహించినాడు. మీరు నిశ్చింతంబుగ నేగి ధర్మనందన సామ్రాజ్యాభిషేకంబున కభిషేకవస్తువులు గూర్పుడు. (అర్జునునిజూచి) అర్జునా నీవింకేమియు

బలితకుము. ఇదివరకు నిన్నొకసారి సమరంబునకుఁ బురికొల్పితి. దాని వలన నొక్కింతయు లాభములేక పోయినది. దానంజేసి యిప్పుడీ చిత్రంబు గేలందాల్చితి. ముందు భీష్ముంబరిమార్చి, యామీఁద శస్త్రగురునివధించి పిమ్మట నాతని పుత్రుండగు నశ్వత్థామను గూల్చి రాధేయుని దర్పంబడంచి సోదరసమేతంబుగ దుర్యోధనుని నంతంబునొందించి ధరాతలంబెల్ల నీయన్న కొసంగెద.

అర్జు—మహానుభావా ! ఇందుకుశక్యము గాని కార్యం బొక్కటియు లేదు. దేవా ! నీవుచేసిన సమయంబు మఱచిపోతివా.

కృష్ణు—బావా ! ధర్మసంరక్షణార్థమై యొక్కొక్క సమయంబున సమయముదప్పినను దప్పవచ్చును. అశ్వంబులును నలసియున్నవి. మనమిప్పుడూరకున్నచో భీష్ముండాక నెవ్వఁడోపుము. మొదట భీష్ముని దాకు దునని బీరంబులెన్నియో పలికితివి.

అర్జు—అయ్యా! నాయందుగృపవహించినాపేరునునిలఁబెట్టుము. నాయొనర్చిన దోషంబుల మన్నింపుము. నన్నుగక్షింపుము. ఇప్పుడు నీవు రథంబెక్కుము భీష్మాదులు నాహస్తంబునఁ బడి యేమగుదురో నీవే చూచెదవుగాక. (పాదములమీఁదఁ బడుచున్నాఁడు)

కృష్ణు—(స్వగతము) ఈతండెట్లును నాభీష్మునిదాకి గెల్వలేడు. ఇందుకేదైన నొకయుక్తి బన్నినంగాని భీష్ముండు మడియుడు (ప్రకాశముగా) సవ్యసాచీ ! రణంబుననీతఁడు గూలుట కొక్కయుపాయంబు సెప్పెద వినుము.

అర్జు—కృష్ణా నీయాజ్ఞకెప్పుడైనను వ్యతిరేకముగాఁ బ్రవర్తించితినా.

కృష్ణు—కరంబునఁ జాపమున్నంతవరకీతనిని నీవుకాదుగదా పురహరుఁడైనను గెల్వలేడు. శిఖండిని బురస్కరించికొని నీవితనిపైశరంబులఁ బ్రయోగించితివేని తప్పకనేలఁ గూలును. ఏలయనిన

పంగనాభిధానుతోడనుపుట్టినప్పుడు గాక మధ్యవయమువ్వ దుర్బి
నవానితోడను గయ్యంబుసేయఁడు శిఖండి యట్టివాఁడేయని నీవె
తెలిగియే యుంటివి. ఇందుకు సందియంబందక నా ప్రయత్నం
బుననుండుము.

అర్జు—ధర్మరతుండును, వయోవృద్ధుండును దయామయుండును నగు
నాతని జంప బుద్ధిపుట్టదు.

తే॥ గీ॥ తండ్రిచనిపోవ మమ్మును • దమ్ముతోడఁ
పెంచి పెద్దవానిగ జేసి • విద్య నేర్పి
ప్రీతి జెందుచుండు నీ • భీష్ముఁడకట
బవరమున నెట్లు వధియింతు • వాసుదేవ ॥

మా సైన్యంబునంతయు నుక్కడగించిన సరే గాని పితామహుని
యధర్మసంగరంబున వధింప జేతులు రావు.

భీష్మ—(స్వగతము) మిగులకష్టపడి ఎట్టకేలకు ధనంజయుఁడు కృష్ణు
నిలిపెను. (ఆలోచించి) అట్లుగాదు. కృష్ణునకు బుద్ధిపుట్టియే
నిలచినాడు కాకున్నచో ప్రళయకాల రుద్రావతారంబును దా
ల్చి భూనభోమండలంబులు ప్రతిధ్వనులిచ్చునట్లు సింహనాదం
బులు గావించుచు భీష్ముని జంపుదు జంపుదుననుచు సుదర్శనం
బుధరించి రథమునుండి నేలకు లంఘించిన యాకృష్ణునికో
పంబు సంహరించుట కెవ్వరు శక్తులగుదురు ! భగవంతుండగు
నీతండు ప్రతిజ్ఞా భంగమున కొడంబడనేమో కదా. (ఆలోచించి)
ఇది కేవలము బీభత్సుని రణంబునకుఁ బురిగొల్పుటకే పన్ను
గడఁబన్నెను. అట్లుగానిచోఁ బాండవ కార్యార్థియై యీతఁడు
మున్ను కురుసభకేతెంచినప్పుడు దుర్యోధనుండితనినిఁబట్టనెంచఁ
గా విశ్వరూపంబు ధరించెను. అప్పుడే యీతండు నైజముగా

దలఁచికొనినచో నాదినంబుతోనే కురుపాండవ కలహంబంతమగును కదా.

కృష్ణు—ఇదివరకు నీవు భీష్ముని జయింతునని బీరంబులు పలికి యుంటివి. అవి మఱచియుంటివా. రిపుల జయించుట రాజధర్మమే కదా. ఇది క్రూరకార్యము కాదు. వేయేటికి? శాంతనవుని వధింపుమని విరించి నీనుదుటవ్రాసినాఁడు. నీవుదప్ప యీవీరునిదాకి గలవీరుండు మనబలంబున లేదు. కావున సంశయింపక నావాక్యానుసారంబు ప్రవర్తింపుము.

అర్జు—దేవా! నీవట్లు వక్కాణింప నేనేమందు.

కృష్ణు—రమ్ము. మనముపోయి తత్ప్రయత్నంబున నుందము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

భీష్మ—అదుగో అర్జునుండు కురుసేనం దాకి నేగుచున్నాఁడు. ఇప్పుడు నేనీతని కష్టపడవలెను.

(నిష్క్రమించుచున్నాఁడు.)

శల్య—(స్వగతము) అదుగో శిఖండిని బురస్కరించుకొని యర్జునుండు గాంగేయుం దాకుచున్నాఁడు. పోరు మిగుల ఘోరంబై యొప్పుచున్నది. ఫల్గునునకు సహాయంబాచరింప భీమసేనాదులు తమ తమ రథములను బరుగెత్తించుచు వడివడిగా నరుదెంచుచున్నారు. (పరికించి) కౌరవ సేనయందా హారవంబులు జనించుచున్నవి.

(తెరలో)

ఉ॥ వచ్చుచున్నవాఁడ సుర • వంద్యపరాక్రమవిక్రముండ, వి
వ్వచ్చునిదాకెదన్ వినుఁడు • పాఱకుడింక సుయోధనుండు,న
స్వచ్ఛగ వైరిసేనలను • వీచమడంచెద రాజభక్తి నిన్
హెచ్చుగబూనినాడమది • నింకిట సందియమందనేటికిన్

సాత్య—అదుగో అశ్వత్థామ భీష్మునికి దోడుపడ బరుగిడుచున్నాఁడు. (పరికించి) ఆహా! ఘోరము ఘోరము! అశ్వత్థామ భీష్మునికి దోడుపడవచ్చుచున్నాఁడని విని యర్జునుండు శిఖండిని ముందిడి భీష్ముని నేలంబడవేసెను. అదుగో దుర్యోధనాదులును, ధర్మరాజాదులును భీష్ముని సన్నిధికేగుచుండిరి. కావున నేనును వారి కడకుం బోయెదను.

(నిష్క్రమించుచున్నాఁడు)

ఇది పంచమాంకము.

శ్రీమత్పరదేవతాయైనమః ॥

హస్తినాపురము.

షష్ఠాంకము.

(కామపాలుఁడు జయంధరుఁడు చెరియొక ప్రక్కనుండి ప్రవేశించుచున్నారు.)

కామ—జయంధరా ! ఎక్కడికింత వేగిరంబుగ నేగుచుంటివి.

జయం—ఏమియు నెఱుంగనివానివలె పలుకుచుంటివేమి. నిరంతర ధర్మనిరతాచార పాలినుఁడు, శాంతస్వాంతుఁడు, సత్యవాక్పరిపాలనాబద్ధకంకణుఁడు, న్యాయమార్గానువర్తియునగు యుధిష్ఠిరభూపాలుని హస్తినాపురరాజ్యాభిషేక మహోత్సవంబని నీకుఁ దెలియదా.

కామ—ఏమేమి యుధిష్ఠిరపట్టాభిషేకమా ఆహా ! మనభాగ్యము అదియెట్లు తటస్థించినది.

జయం—పాండవులు ధర్మయుద్ధంబునఁ గౌరవుల నోడించిరి.

కామ—కౌరవులందరును మడిసిరా.

జయం—ధృతరాష్ట్రవిదురులును, కృపాశ్వత్థామ కృతవర్మలును తప్ప తక్కిన బలంబంతయు నశించినది.

కామ—నేనీమధ్య పురంబున లేకుంటఁ జేసి సంగ్రామచిత్రంబులువీక్షింపనైతిని. సవిస్తరంబుగ నెఱింగింపుము.

జయం—భీష్ముఁడంప శయ్యనలంకరించుట నీవెఱింగినదే కదా.

కామ—అంతవఱకును నేనెఱుంగుదు. అపైన జెప్పుము.

జయం—అట్లు భీష్ముండంప శయ్యనలంకరించిన పిమ్మట దుర్యోధనుండు ద్రోణాచార్యునిం జేరి యతని పాదకమలములకు నమస్కరించి మహానుభావా! ద్రోణాచార్యా! శస్త్రప్రయోగప్రవీణత్వంబున నీకెవ్వరును సాటిగారు. నీవిద్యా మహాత్మ్యం బంతయు మేమిదివఱకు గాంగేయునిచే విని యుంటిమి. పది దినంబు లద్వితీయపరాక్రమంబున పోరి భీష్మాచార్యుండంప శయ్యనలంకరించి నాఁడు. కావున మాయందు కృపాంతరంగుండవై సర్వసేనలకు నధిపతివి గమ్ము. " అని వేడినందుకు రాజభక్తియే ముఖ్యంబని తలంచి గురుండు సమ్మతించి, దుర్యోధనునింగనుంగొని " వత్సా! కురునాథా! భీష్ముని యనంతరంబున నన్ను సైన్యాధిపతిగాఁ జేసినందుల కెంతయు సంతసంబందితి. నీకొక్క వరంబీయ నెంచితి. కోరుకొనుమని చెప్పెను. అందులకు దుర్యోధనుండాతనింగనుంగొని " దేవా యజాతశత్రుని గాఢంబున ప్రాణంబుతోఁ బట్టి తెచ్చి పెట్టు మదియే చాలునని విన్నవించెను. అందుల కస్త్రగురుండాతనిం గనుంగొని " కుమారా యజాతశత్రుఁ బట్టి తెచ్చి నందువలన ప్రయోజనంబేమియని యడుగ నందులకా రాజు ప్రత్యుత్తరంబిచ్చె. మహానుభావా! ధర్మనందనునిఁ గయ్యంబున జంపితిమేని సవ్యసాచి నిజభుజాదండ కోదండ కళా పాండిత్య మేపార కురుబలంబు సమయించు నొకవేళ వానిని మనము జె[illegible]లితిమేని సుదర్శనంబున మనతలల నఱికి

గోవిందుఁడు కుంతికైనను రాజ్యంబునిచ్చును. అట్లుగాకుండ ధర్మనందనుని దెచ్చితిరేని మరల ద్యూతమును నెపంబు గల్పించి యడవులకు బంపవచ్చును. ”

కామ—అందులకు ద్రోణుండు సమ్మతించెనా !

జయం—అందులకాతండు మనంబున వారికపటోపాయంబులకు నసహ్యపడి యర్జునుండు రణంబున లేకుండెనేని యుధిష్ఠిరుని బట్టి తెచ్చెదనని ప్రతిజ్ఞజేసెను. తరువాత ద్రోణుని ప్రతిజ్ఞకు దర్మనందనుండు భీతిల్ల యర్జునుండాతనికి ధైర్యంబు సెప్పి సంశప్తకుల మీఁదికి యుద్ధంబున కేగుట కనుజ్ఞ వేసి యేగెను.

కామ—అటుపిమ్మట నేమైనది.

జయం—అటుపిమ్మట నర్జునుండు లేడుకదాయని తలంచి ద్రోణుండు చెలరేగిన మత్తగజంబు చాడ్పునఁ బాండవబలంబులయందు జొచ్చి తనఖడ్గంబున నెదురైనవారినెల్ల నంతకునింటికతిథులుగాఁ జేయుచు ధర్మనందనుని బట్టుటకై యత్నంబొనర్చుచు బద్మవ్యూహంబను నొక మొగ్గరంబును బన్నెను.

కామ—తరువాత,

జయం—ధర్మజాండందులకు మొగ్గరంబు జొరఁదగిన వారెవ్వరును లేరని చింతింపుచు నభిమన్యుండందులకు దగినవాఁడని తలంచి యకుమారుని గాంచి « కుమారా ! ఈమొగ్గ భేదించుట కర్జునుండును, నచ్యుతుండును, ప్రద్యుమ్నుడును నీవును దప్పమరొక్కరు శక్తులుగారు. ద్రోణాచార్యుండు నేడు నన్ను బట్టి సుయోధనుని ముందుబెట్టెదనని బిట్టుప్రతిజ్ఞ గావించియున్నాడు. పార్థుండుల్లసమాఢ్యుండ[illegible]ద్దానిని భేదించినమ్మ

రక్షింపు" మని పలికెను.

రామ—తరువాత,

జయం—అందులకక్కుమారుండు, తండ్రీ! ఈవ్యూహంబు భేదించుతెఱంగు మున్ను మాతండ్రి నాకెఱింగించినాఁడు ఇందుకు సందియంబందకుము. నేనా మొగ్గరంబును జించి చెండాడి మీకు తెలుపు గలిగించెద. సుభద్రయు నర్జునుండు నన్ను గన్నందుల కింతమాత్రపుకార్యంబు సేయఁజాలనా! పసివాఁడగు గొల్లవాఁడనేక గోవులమందలను దోలు విధంబున రిపుబలంబులం దోలెద." నని పలికి తనసారథియగు సుమిత్రుని చేరుదెమ్మని నియోగింప, యభిమన్యుండు దాని నారోహించి, దానిని ద్రోణానీకంబుపైకిఁ బఱపించి, నిర్భీతితో గౌరవసైన్యంబుం గవిసెను. అట్లుగవిసిన యక్కుమారకంఠీరవుండు భూనభోంతరాళం బదరనార్చుచు నిలునిలుమని యదల్చుచు, తనధనుర్విద్యాప్రవీణత్వంబు రిపులకొక్కింత జూపఁదలంచి మార్గణాగణాసారంబు బరగింపుచు, యాహవదోహలంబగు తన యరదంబు మెరయ నిర్వక్రపరాక్రమంబు నెరపుచు నెక్కడ జూడ నక్కడ దానయై వెలుంగుచు, నేరికి నెదురింపరాక, యెదిరించిన వారిని నొక్కొక్క కోలంగూలనేయుచు, రణక్రీడసలుపుచు, జ్యానాదంబుని గుపింపుచు, హస్తద్వయంబునుండి బెడిదంపుటంప వానఁ గురిపించుచు, నెదిరినిల్చిన పగర శిరంబుల వ్రీల్ల నేయుచు, చతురంగబలంబులు దునియలు, పరియలు, గుదులునై, నేలంబడఁ జేయుచు, మెఱుగు మెఱసిన తెఱంగున, గొఱవిద్రిప్పిన చందంబున, గాల్చిచ్చు బొడివిన చాడ్పున,

విపక్షబలంబుల ద్రుంచుచు నెట్టకేలకుఁ బద్మవ్యూహంబు నుజొచ్చె.

శాము—అహా ! ఏమి శౌర్యము—తరువాత,

జయుం—అట్లా కుమారుండు పద్మవ్యూహంబును జొచ్చి వైరిసేనా మధ్యంబున, మధ్యాహ్నకాలమార్తాండతేజో విరాజమానుండై వెలుంగుచు, వీరవిక్రమ విహారంబుసల్పుచు, వైరిసేనందాకి తనశౌర్యబు మెరయ, రథంబుల నుగ్గుసేయుచు సామజంబుల తలలు నఱుకుచు, తురంగంబు నేలఁ గూల్చుచు, రిపులు ప్రయోగించు కుంతలంబుల గ్రుమ్మచు, కుఠారంబులనడచుచు, భిండివాలంబుల భేదింపుచు, ముద్గరంబులచ్ఛేదింపుచు, ప్రళయసమయ సమారంభ సంరంభ జృంభమాణపరాశాంభవీవిటలతటన్స్ఫుటితకేలికలాపంబునడరుచుండె. అప్పుడు సంగ్రామరంగంబు, నేలంగూలిన సమదగజతురంగంబులును, వీరుల శిరంబులును రక్తప్రవాహపూరంబును గలిగి, భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ భేతాళాది గణకోలాహలంబు చేనొప్పుచుండె.

శాము—తరువాత,

జయుం—ఇట్లద్వితీయ నైపుణ్యంబున బోరాడుచుండు నక్కుమారుని కెదురై యెవ్వడు నిల్వజాలకుండె. వైరిబలంబులు వెన్నిడిపఱుగిడ దొడంగె. ఆసమయంబున, పద్మవ్యూహంబునుజొచ్చి కుమారునకు సహాయంబుసేయ వేచియున్న భీమాదులందు ప్రవేశించుటకు యత్నించుచుండ, గడుసత్వంబున నచ్చటకు సైంధవుండువచ్చి వ్యూహంబుజొచ్చు పాండవుల కడ్డుపడియె.

శాము—సఖుడా ! అంతమహా బలపరాక్రమవంతులగు భీమసేనాదుల నీతడెట్లాప గలిగెను ?

జయం—ఇదినీవెఱుంగవా! పాండవులరణ్యంబుననుండు సమయంబున ద్రౌపదీ కారణంబున నీసైంధవుండు వాయునందనునిచే భంగపడి చింతాకుల చిత్తుండై, పరమేశ్వరునిగూర్చి తపంబుసేయ నతండు ప్రీతుండై సాక్షాత్కరింప, నీజయద్రథుండు నీపాండవులరణంబున నోర్చునట్లుగా వరంబీయుమని ప్రార్థింప, నద్దేవుండు, ధనంజయుఁడుతప్ప తక్కిన నలువురునీచే నివారితులగుట యొక్కదినంబు గలుగుగాక,,యని వరంబిచ్చె, ఆకారణంబున నేడిట్లు నిలువరించినాఁడు.

కామ—తరువాత నేమైనది—

జయం—భీమసేనాదులు పద్మవ్యూహంబు జొరలేకపోయిరి. అభిమన్యుఁడించుకయు భీతిలేక వైరులందలపడి దుర్యోధనునిసుతుండగు లక్ష్మణుని వధించెను. పిదప గర్ణుడు మొదలగు యోధులు వంచనచే నభిమన్యుని విరథుంగావించిరి. అప్పటికిని నాతండు జంకక బోరుచుండ, దుశ్శాసన సుతుండతనిందాకయొండొరులు గదలచే మోదికొని మడిసిరి.

కామ—పాపము భీమాదులు పద్మవ్యూహంబుజొచ్చినచో యిట్లుజరుగకుండునుగదా. తరువాత నేమైనది.

జయం—అనంతరము సంశప్తకులమీఁదికి గయ్యంబున కేగిన ధనంజయుండేతెంచి కుమారువధవిని చింతాకులితస్వాంతుండై క్రమ్మర ధైర్యంబును బూని, సైంధవుండడ్డుపడుటచే నట్లయ్యెనని విని కోపారంభసంరంభుండై సైంధవుని సూర్యుండస్తగిరికి జేరక పూర్వమువధింతు అట్లువధింపలేకున్నచో గాండీవంబుతో గూడ నేనే యగ్నిజ్వాలలయందు భస్మమైపోదు నని బిట్టు ప్రతిజ్ఞ గావించెను.

కామ—తరువాత,

జయం—ప్రతిజ్ఞవిని సైంధవుండు భయపడి దుర్యోధను నిజేర యాతండాతనికి ధైర్యంబు జెప్పతగిన రక్ష గావించి మహారథికులందరిని నాతని చుట్టును నుంచెను. అట్లు ప్రతిజ్ఞ గావించి, శ్రీకృష్ణుండు తేరునడుప, యర్జునుండు రథంబెక్కి కురుసేనందాకి, ద్రోణాచార్యుని యనుమతిం గొని మొగ్గరంబుసొచ్చి తనకడ్డమైనవారల వధింపుచు దుర్యోధన కర్ణాదివీరుల నోర్చుచు, సైంధవుని దునుముటకై యత్నంబొనర్చుచుండిరి. అప్పుడు సవ్యసాచి కృష్ణుని జూచి " గోవిందా సైంధవుండు గనిపించుటలేదు సంధ్యాసమయంబు వచ్చుచున్నది. దీనికేమి తెరువని యడుగ, నందులకు గోవిందుడు దీనికి యుపాయంబు నేనుగల్పించెద. ఇనమండలంబు మఱుగు పడునట్లు నేజేసెద. దానంజేసి యాతండు నీప్రతిజ్ఞ భంగమైనదను సంతసంబున తలయెత్తి విచ్చలవిడిగ జరించు. అప్పుడు నీప్రతిజ్ఞ దీర్చికొమ్మని చెప్పి సూర్యమండలంబు మఱుగుపడజేసెను. అంతట సైంధవుండు నిజముగా రవిగ్రుంకెనని సంతసించుచు రథంబుపైనుండి యర్జునుని జూచుచుండ నాసమయంబున ధనంజయుండాతని తలఁదెగనేసెను. అట్లు తెగనేసిన తల నేలఁ బడకుండ శరంబులచే బంతిభాతినిఁ ద్రిప్పుచు కృష్ణవచనానుసారుండై పాశుపతంబును సంధించి దానిచే నాశిరంబు శమంతకపంచకసమీపంబునఁ దపము సేయుచున్న సైంధవుని జనకుని యొడిలోఁ బడునట్లు జేసెను.

కామ—తరువాత,

జయం—తరువాత ! ద్రోణాచార్యుండు దుర్యోధనుని ప్రోత్సాహంబు నరౌద్రాకారుండై పాండవబలంబుల నుఱుమాడుచుండ శ్రీకృష్ణవచనప్రబోధితుండై ధర్మజుండు ద్రోణునితో నశ్వత్థామ చచ్చెనని యేనుఁగు నెపంబునఁ జెప్ప నయ్యస్త్రగురుండు శోకాకులితస్వాంతుండై తనశరంబులవిడిచె. అట్లస్త్రంబులవిడిచి నేలఁబడియున్న యాతనికంఠంబు పాండవసేనాధిపతియగు ధృష్టద్యుమ్నుండు గోసెను.

కామ—తరువాత,

జయం—తరువాత, శల్యసారథ్యము వహించిన కర్ణుండు పాండవబలంబును దాకెను.

కామ—ఏమేమీ ! కర్ణునిరథమునకు శల్యుండు సారథియై యుండెనా ఆశ్చర్యముగ నున్నదే.

జయం—ఇందాశ్చర్యమేమున్నది. వెనుక నొకసారి శల్యుఁడు దుర్యోధనునకొకవరంబిచ్చెను. దానంజేసి దుర్యోధనుండట్లు సేయుమనికోరెను. ఇదియుంగాక రాజభక్తిఁగల మానవుఁడెట్టికార్యంబును జేయుచుండు కదా. రాజభక్తికి మించినదేదికలదు. కర్ణుండు మిగులశౌర్యంబు జూపి పాండవబలంబును దాఁకి పోరఁగడంగెను. ద్రౌపదిని నిండుసభకీడ్చుకొనివచ్చిన దుశ్శాసనుండు భీమునితోఁ బోరిచచ్చెను. శకునికిని నట్టిగతియే పట్టినది. బ్రాహ్మణశాపంబునఁ గర్ణు రథము, భూమిగ్రుంగ నర్జునప్రయుక్తమగు ఘోరశరంబారాధేయునిశిరంబుఁ ద్రుంచెను అనంతరము శల్యుఁడు సేనానియై రణంబొనర్చి ధర్మనందనునిచేఁ గూలెను. ఇట్లు సకల సైన్యంబును మడియ దుర్యోధనుండు భీతిల్లి గదామాత్రసహాయుండై శమంతపంచక

సమీపంబునను్న హ్రదంబున దాగియుండ, కృపాశ్వత్థామ కృతవర్మలతనికడ కేగి పాండవులనోర్చి వత్తుమని చెప్పిరి అనంతరము ద్రోణనందనుండు నిద్రావశులైయున్న దృష్టద్యుమ్నుని, శిఖండిని ద్రౌపదేయులను వధించెను. పిమ్మట దుర్యోధనుండు హ్రదంబుననున్నవాఁడనివిని పాండవులచ్చటికేగి కొన్ని పౌరుషపు వాక్యముల నుగ్గడింప నతండు బయలువెడలి వచ్చెను. ఆసమయంబున నచ్చటకుఁ బలరాముండేతెంచెను. భీమదుర్యోధనులు గదాయుద్ధంబొనర్చిరి. అందును యోధనుండు నిహతుండయ్యె. ఇత్తెరంగునఁ గురుబలంబు నశించెను. పోనిమ్ము. దుర్మార్గులు నశించిరి. ఇంక హాస్తినాపురంబు దేవతాస్వరూపులహస్తంబునంబడెను. తత్పట్టాభిషేకోత్సవంబుఁ గన్నులారఁ జూచినత్తము. రమ్ము.

కామ — అట్లనే. —

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

పట్టాభిషేకము.

(ధర్మరాజు సింహాసనంబలంకరింప, పౌరులిరువంకలఁ గొల్చుచుందురు)

శ్రీకృ—పౌరులారా? భారతమాత గర్భసంజనితులారా? రాజే ప్రజకుఁ దల్లియుఁ దండ్రియు. రాజభక్తినిఁ బూని చరించెడి మనుజుని సజ్జనులు కీర్తింతురు. కావున మీరందరును రాజభక్తిఁ బూని చరింపుచు యశంబునందుఁడుఁ (ధర్మజునవలోకించి) ధర్మనందనా? దాయలనిర్జించి ధర్మమార్గంబున రాజ్యంబుఁ గైకొని పట్టాభిషిక్తుండవైతివి. ఇంకనేమి కావలయును.

ధర్మ—దేవా? ఇంకనేమి కావలయు, అయినను నిట్లగు గాక.

దర్బారువృత్తము.

భూతలమున నృపజలు • భూరిసుఖముల్ గనుచు • పుణ్యమతులై
వెలయు గాతఁ
నీతముగ వర్షములు • నేలఁబడఁగా నెపుడు • నిండుఫలమీయుత
పొలంబుల్
ఖ్యాతిగను రాజు నెడ • గాంచుత జనంబులతి • గౌరవము భక్తి
ననిశంబుఁ
జేతయును ధర్మగతి • నిఁ దొలఁగకఁ పుడమి • నిఁ సతము
నేలుతతిరక్తిఁ

సంపూర్ణము.

బుడ్లుచాలాఖర్చుఅయినవి.   వేలకొలదిఆర్డర్లువచ్చుచున్నవి.

దేవామృతముఅనేతలనొప్పిమందు

దేవామృతము అనేతలనొప్పిమందు. ఇదిప్రతివారిగృహమున నుండవలసినది. ఇదిఅనేకములగుబాధలనుమాన్పును. ఇట్టిదిమీరెన్నడునుచూచియుండలేదు. దీనికిపథ్యములేదు (1)ఈతైలమును తలనొప్పిగల స్థలమున కొంచెము మర్దనాచేయవలయును. (2) పక్షవాతము నొప్పులుగల స్థలమున యీమందును పదినిమిషములు మర్దనాచెయ్యవలయును, చేసినపిదప వేడినీళ్లతో తోమవలయును. యిట్లురోజుకు రెండుసారులుచెయ్యవలయును. (3)బెణుకులు, కీళ్లవాపులు, కీళ్లనొప్పులుకూడకుదిరించును.(4) మూలవ్యాధిగల స్థలమున కొంచెముమందును వ్రాసినపిదప వేడినీళ్లతో కాయవలయును. (5)యేనుగుకాళ్లుగల స్థలమునయీమందును గట్టిగాతోమవలయును. (6)దగ్గు, పడిశమునాపుటకు, ముక్కుమీదను మెడనొమ్ముమీదను యీమందును రోజుకునాలుగుసారులు మర్దనాచెయ్యవలయును. (7)వెన్నపోట్లు, గవదబిళ్లలు, బొబ్బలు, గల స్థలమున యీమందును రోజుకురెండుసారులు బాధపోవువరకు వ్రాయవలయును, (8)గాయములు, కాలినపుండ్లుగల స్థలమునయీమందును తమలపాకునకు వ్రాసి రోజుకురెండుసారులు కట్టవలయును. (9)తేలు కుట్టుటకు, జెర్రికుట్టుటకున్నూ, కందిరీగకాటునకున్నూ, యీమందురెండుసారులు మర్దనాచేసినపిదప చన్నీటిలో పెట్టవలయును. (10)యేవిధమగు నొప్పియున్నను యీమందువ్రాయవచ్చును. దీనివెల 0—10—0 పోస్టేజీసహా 0—14—0 కావలసినవారు యీక్రింద చిరునామాదారునకువ్రాసి తెప్పించవలెను.

దేవనశెట్టి వెంకటరత్నం. రాజమండ్రి పెద్దబజారు.